WWW.TELUGUJYOTHIDAILY.IN
www.epaperteluguj yothidaily.in

PRGI NO TGTEL/25/A2223

TJ99 అనుక్షణం జనం కోసం NEWS

# తెలుగు జ్యోతి

అనుక్షణం జనం కోసం
జాతీయ దినపత్రిక

## విలేకరులు కావలెను

ప్రజా గళాన్ని బలంగా వినిపిస్తూ..
అవినీతిపై సమరాన్ని సాగిస్తున్న
తెలుగు జ్యోతి న్యూస్ తెలుగు
నపత్రికలో పనిచేయుటకు అనుభవం,
ఆసక్తి గల వారికి అవకాశం కలదు.
కలిగినవారు సంప్రంచగలరు

సెల్ : 97009 59506

తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ | సంపుటి: 02 | సంచిక: 71 | ఎడిటర్ : దువ్వల శేఖర్ యాదవ్ | సోమవారం 20 జూలై 2026 | పేజీలు : 6 | వెల : 4-00

PUBLISHED FROM : HYDERABAD, CIRCULATED TO HYDERABAD, WARANGAL,NALGONDA, KHAMMAM,RANGAREDDY, KARIMNAGAR, AMARAVATI,KADAPA,SRIKAKULAM

## పార్లమెంట్ సమావేశాలకు సర్వం సిద్ధం

- 8 బిల్లులతో కేంద్రం రెడీ
- నీట్, అయోధ్య అంశాలపై పోరుకు విపక్షాలు సై
- సోమవారం నుంచి ప్రారంభం కానున్న పార్లమెంట్ సమావేశాలు
- సభలు సజావుగా సాగేందుకు అన్ని పార్టీలు సహకరించాలని కోరిన కేంద్రం
- సభలో ప్రవేశపెట్టనున్న ఎనిమిది బిల్లులు



## అఖిలపక్ష సమావేశాన్ని బహిష్కరించిన విపక్షాలు

- ఎన్‌సీపీఐకి ఆహ్వానంపై అభ్యంతరం
- స్పీకర్ గుర్తింపు లేదన్న తృణమూల్
- వెబ్‌సైట్‌లో ఇంకా టీఎంసీ సభ్యులే
- రెబల్ ఎంపీల పార్టీపై వివాదం
- ఆహ్వానానికి కృతజ్ఞత తెలిపిన ఎన్‌సీపీఐ





### ఎస్ఐఆర్‌పై ఇన్‌ఛార్జి మంత్రులదే

# బాధ్యత

- నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు
- ఆగస్టు 3 వరకు నేతలు గాంధీభవన్‌కు రావొద్దు
- సర్‌పై కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జూమ్ సమావేశం
- పార్టీ ముఖ్యనేతలకు పలు కీలక సూచనలు చేసిన సీఎం
- సర్‌ను ఇన్‌ఛార్జ్ మంత్రులు పూర్తి పర్యవేక్షణ చేయాల్సిందే

హైదరాబాద్

ఛైర్మన్, ఇతర పదవుల కోసం గాంధీభవన్ చుట్టూ తిరిగే నాయకులకు ఇకపై అపాయింట్‌మెంట్లు ఇవ్వొద్దని, రేపటి నుంచి ఆగస్టు 3తేదీ వరకు ఎవ్వరూ గాంధీభవన్‌కు రావొద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ అంశంపై కాంగ్రెస్ పార్టీ నాయకులతో నిర్వహించిన జూమ్ సమావేశంలో పార్టీ నాయకత్వానికి ఎస్ఐఆర్‌పై సీఎం రేవంత్ రెడ్డి స్పష్టమైన దిశానిర్దేశం చేశారు. సోమవారం నుంచి పది మంది ఇన్‌ఛార్జి మంత్రులు అన్ని జిల్లాల్లో ఎస్ఐఆర్‌పై సమీక్షా సమావేశాలు నిర్వహిస్తారని, పార్లమెంట్ సమావేశాల్లో ఉన్న ఎంపీలు కూడా ఎప్పటికప్పుడు సమీక్షలు కొనసాగించాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఇన్‌ఛార్జీలుగా ఉన్న చోట ఎంపీలు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎస్ఐఆర్ గడువును ఆగస్టు 3వ తేదీ వరకు పొడిగించడం కాంగ్రెస్ పార్టీకి వచ్చిన కీలక అవకాశమని, ప్రతి నాయకుడు దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్రంలోని 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇప్పటికే 489 సమావేశాలు నిర్వహించినప్పటికీ, వెనుకబడిన నియోజకవర్గాల్లో ఇప్ప టికైనా చురుకుదనం చూపించాలని రేవంత్ రెడ్డి ఆదేశిం చారు. పార్టీ పరంగా ఎస్ఐఆర్ ఇన్‌ఛార్జీలుగా పనిచేస్తున్న నాయకులు పరస్పర సమన్వయంతో ముందుకెళ్లాలని, ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జీలు, ఛైర్మన్లు బీఎల్ఓల నివేదికల కంటే బీఎల్ఏల

- మిగతా3లో




### పేదల సొంతింటి కల

# సాకారం దిశగా

- క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇళ్లకు శ్రీకారం
- పేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యమన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్
- క్యూర్ పరిధిలో లక్ష ఎల్‌ఐజీ ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తాం
- తొలి విడతలో ప్రతి నియోజకవర్గానికి 500 ఇళ్లు


హైదరాబాద్

లహైదరాబాద్‌లోని పేదల సొంతింటి కలను నిజం చేయబోతున్నట్లు గృహనిర్మాణశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు 'క్యూర్' పరిధిలో లక్ష ఎల్?ఐజీ ఇందిరమ్మ ఇళ్లకు సోమవారం శ్రీకారం చుట్టబోతున్నట్లుగా పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన దరఖాస్తు విధానం, అర్హతలు, బ్రోచర్‌ను సోమవారం

- మిగతా3లో

### అక్రమ ఫీజులకు

# అడ్డుకట్ట!




- తరగతుల వారిగా ట్యూషన్ ఫీజు వివరాలను వెబ్‌సైట్‌లో పొందుపరచాలి
- స్కూళ్లకు విద్యాశాఖ ఆదేశాలు
- 2023-24, 2024-25 నాటి వార్షిక పరిపాలనా నివేదికలు, ఆడిట్ నివేదికలు సమర్పించాలని ఆదేశం
- ఈ నెల 30వ తేదీలోపు సైట్‌లో అప్‌లోడ్
- లేదంటే సంబంధిత స్కూల్‌కు షో-కాజ్ నోటీసులు



## చారిత్రక పర్యటనకు రాష్ట్రపతి

- తొలిసారిగా మాల్దోవా, నార్త్ మాసిడోనియాకు!
- రాష్ట్రపతి ద్రౌపది ముర్ము మూడు దేశాల పర్యటనకు శ్రీకారం
- తొలిసారిగా మాల్దోవా, నార్త్ మెసిడోనియాకు వెళ్లనున్న భారత రాష్ట్రపతి
- మూడు దశాబ్దాల తర్వాత రొమేనియాలో ముర్ము పర్యటన
- వాణిజ్యం, పెట్టుబడులే ప్రధాన అజెండాగా ఈ చారిత్రక యాత్ర

### గృహజ్యోతిపై

# ఎల్‌నినో ప్రభావం

- ఎల్‌నినో ఎఫెక్ట్‌తో తగ్గిన గృహజ్యోతి వెలుగులు
- జీరో బిల్లుకు దూరమవుతున్న లబ్ధిదారులు
- వర్షాభావ పరిస్థితుల వల్ల పెరుగుతున్న ఉక్కపోత
- ఎక్కువగా విద్యుత్ వాడుతూ జీరో బిల్లుకు దూరం
- ఉచిత కరెంటు బిల్లు పొందే అవకాశాన్ని కోల్పోయిన 7 శాతం మంది



హైదరాబాద్

వర్షాకాలం మొదలై నెలన్నరవుతోంది. కానీ వానల జాడ మాత్రం లేదు. ఎల్‌నినో ప్రభావంతో వానదేవుడు కురవకుండా మొఖం చాటేశాడు. వర్షాభావ పరిస్థితుల్లో ఎండ తీవ్రత వల్ల ఉక్కపోత ఎక్కువగానే ఉంది. జులైలోనూ ఏసీలు, కూలర్లు నడిపించాల్సిన పరిస్థితి నెలకొంది. దీనివల్ల గృహ, వాణిజ్య, పారిశ్రామిక, వ్యవసాయ అవసరాలకు విద్యుత్తు వినియోగం భారీగా పెరిగింది. గతంలో ఎప్పుడూ ఇలాంటి దారుణమైన పరిస్థితులు లేవని అధికారులు చెబుతున్నారు. అయితే ఈ ప్రభావం గృహజ్యోతి పథకంపై పడుతుంది. విద్యుత్తును ఎక్కువగా వాడడం వల్ల చాలా మంది లబ్ధిదారులు జీరో బిల్లుకు దూరమవుతున్నారు. గతేడాది పోలిస్తే ఈసారి 7 శాతం మంది ఉచితంగా

- మిగతా3లో

# కీ.,శే., పట్లోళ్ల వెంకటనారాయణ రెడ్డి మొదటి వర్ధంతి సేవా కార్యక్రమాలు నిర్వహించిన కుటుంబ సభ్యులు..





తండ్రి ఆశయాలను కొనసాగిస్తున్న కుమారులు, పి మనోజ్ రెడ్డి ,భాస్కర్ రెడ్డి, సంతోష్ రెడ్డిలు.
మొదటి వర్ధంతి సందర్భంగా ల్యాబ్ ట్యాబ్ లు, ట్యాబ్ లు, కుట్టు మిషన్లు, ప్లేట్స్ అందజేసిన కుమారు.




మారేపల్లి పాఠశాలలో కీ శే పట్లోళ్ల వెంకట నారాయణరెడ్డి జ్ఞాపకార్థం విద్యార్థులకు ల్యాప్ టాప్ ట్యాబ్ లు అందించిన కుమారులు మనోజ్ రెడ్డి భాస్కర్ రెడ్డి సంతోష్ రెడ్డి

**తెలుగు జ్యోతి న్యూస్ కొండాపూర్**
**18 జూలై సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.**

సంగారెడ్డి జిల్లా, కొండాపూర్ మండలం మారేపల్లి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కీ.,శే., వెంకటనారాయణ రెడ్డి మొదటి వర్ధంతి సందర్భంగా ఉత్తమ ర్యాంకులు సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు, క్యాప్ ట్యాప్ , ట్యాబ్ లు అందజేసినారు, గ్రామస్తులకు జీవనోపాధి కోసం కుట్టుమిషన్ లు పంపిణీ చేశారు వారి కుమారులు. కొండాపూర్ మండలం ప్రజా పరిషత్ మాజీ అధ్యక్షులు, పి మనోజ్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, సంతోష్ రెడ్డిలు, మాట్లాడుతూ మా తండ్రి ఆశయాలను కొనసాగిస్తామని తెలియజేశారు. ప్రతి సంవత్సరం పేద విద్యార్థుల ఉన్నత చదువుల కోసం మా వంతు సహాయ సహకారాలు అందజేస్తామన్నారు. స్వర్గీయ, వెంకట నారాయణరెడ్డి జ్ఞాపకార్థం ప్రతి ఏడాది సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు. పి మనోజ్ రెడ్డి మాట్లాడుతూ తమ తండ్రి గ్రామ అభివృద్ధి కోసం మా కుటుంబ సభ్యుల సంక్షేమం కోసం అహర్నిశలు కృషి చేశారన్నారు. ఆయన ఆశయ సాధనాల కోసం గ్రామాభివృద్ధికి తోడ్పడుతామన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం బాధ్యతగా భావిస్తున్నామన్నారు. మా మారేపల్లి గ్రామంలో ప్రజలకు ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని విద్యార్థిని ,విద్యార్థుల చదువుల కోసం కృషి చేస్తూ, పాఠశాల అభివృద్ధికి కూడా మా వంతు కృషి చేస్తామన్నారు. గ్రామానికి తమ తండ్రి చేసిన చేసిన సేవలు చిరస్మరణ నియమన్నారు. ఆయన చేసిన స్ఫూర్తిని భావితరాలకు చేరేలా ఆదర్శంగా ముందుకు తీసుకు వెళ్లే విధంగా సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు .ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, వారి బంధువులు, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. స్వర్గీయ వెంకట నారాయణరెడ్డి చేసిన సేవలను ,వారి జ్ఞాపకాలను స్మరించుకున్నారు. వారి ఆశలను సిద్ధాంతాలను ముందుకు తీసుకెళ్తామన్నారు.

## డా. రఘుపతి జాధవ్‌కు బెస్ట్ ఆర్థోపెడిక్ ఆస్టియో అవార్డు






**తెలుగు జ్యోతి జూలై 19**
**హైదరాబాద్:**

ప్రముఖ వెన్నెముక, కండరాలు--ఎముకల వ్యాధుల నిపుణుడు డా. రఘుపతి జాధవ్ ప్రతిష్ఠాత్మక లి"బెస్ట్ ఆర్థోపెడిక్ ఆస్టియో అవార్డు"లిను ఆస్టియోపతి అసోసియేషన్ ఆఫ్ ఇండియా (OAI) నుంచి అందుకున్నారు. ఆస్టియోపతి, ఆర్థోపెడిక్ పునరావాసం మరియు రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించినందుకు గాను ఈ అవార్డును ప్రదానం చేశారు.జాతీయ స్థాయి వైద్య సదస్సులో ప్రముఖ వైద్యులు, అకాడెమిక్ నిపుణులు, ఆస్టియోపతి అసోసియేషన్ సభ్యుల సమక్షంలో డా. జాధవ్‌కు ఈ పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించి, వెన్నెముక, కీళ్లు మరియు కండరాల సమస్యలకు శస్త్రచికిత్స అవసరం లేకుండా సమర్థవంతమైన చికిత్సలను అందించడంలో చేసిన విశిష్ట సేవలను కొనియాడారు.ఆస్టియోపతి, చిరోప్రాక్టిక్, ఫిజియోథెరపీ విధానాలను సమన్వయం చేస్తూ దీర్ఘకాలిక నొప్పులు, కదలికల సమస్యలతో బాధపడుతున్న వేలాది మంది రోగులకు సమగ్ర వైద్య సేవలను అందిస్తూ డా. రఘుపతి జాధవ్ ప్రత్యేక గుర్తింపు పొందారు. రోగి కేంద్రిత, శాస్త్రీయ ఆధారాలతో కూడిన వైద్య సేవలందించడంలో ఆయన చూపుతున్న నిబద్ధతకు ఈ అవార్డు గుర్తింపుగా నిలిచింది.

# సింగరేణి బొగ్గు నాణ్యతపై రాజీ లేదు

**ఉత్పత్తి నుంచి డిస్పాచ్ వరకు ప్రత్యేక పర్యవేక్షణ**
**ఏరియాల వారీగా స్పెషల్ అధికారుల నియామకం**
**సీఎండీ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి**

**భద్రాద్రి కొత్తగూడెం(తెలుగు జ్యోతి న్యూస్):**




రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో విద్యుత్ డిమాండ్ పెరుగుతున్న నేపథ్యంలో బొగ్గు ఉత్పత్తిని పెంచడంతో పాటు ప్రకటించిన గ్రేడ్‌కు అనుగుణంగా నాణ్యమైన బొగ్గును నిరంతరాయంగా సరఫరా చేయడానికి సింగరేణి సంస్థ ప్రత్యేక కార్యాచరణ ప్రారంభించిందని ఈ మేరకు ఏరియాల వారీగా ప్రత్యేక అధికారులను(స్పెషల్ ఆఫీసర్లు) నియమిస్తూ ఆదేశాలు జారీ చేయడం జరిగిందని సింగరేణి సీఎండీ డాక్టర్ బుద్ధ ప్రకాష్ జ్యోతి తెలిపారు. సింగరేణి భవన్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో బొగ్గు ఉత్పత్తి, బొగ్గు నాణ్యత, గ్రేడ్ పరిరక్షణ, డిస్పాచ్ అంశాలపై సీఎండీ ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ బుద్ధ ప్రకాష్ జ్యోతి మాట్లాడుతూ రానున్న మూడు నెలల పాటు ఈ ప్రత్యేక అధికారులు తమకు కేటాయించిన ఏరియాల్లో బొగ్గు ఉత్పత్తి నాణ్యత గ్రేడ్ పరిరక్షణ డిస్పాచ్ ఉత్పాదకత పనితీరు మెరుగుదల ఏరియాలు కార్పొరేట్ విభాగాల మధ్య సమర్థవంతమైన సమన్వయం, అలాగే కార్పొరేట్ సామాజిక బాధ్యత(సి ఎస్ ఆర్) కార్యక్రమాల అమలును నిశితంగా పర్యవేక్షణ చేయడం జరుగుతుందన్నారు. సింగరేణి బొగ్గు నాణ్యతే సంస్థకు గుర్తింపని దానిపై ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడబోమని స్పష్టం చేశారు. ప్రకటించిన గ్రేడ్‌కు అనుగుణంగా వినియోగదారులకు బొగ్గు సరఫరా జరిగేలా అన్ని ఏరియాల్లో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించినట్లుగా చెప్పారు. కొన్ని ఏరియాల్లో అన్‌గ్రేడెడ్ బొగ్గు, షేల్ కలవడం వల్ల నాణ్యత పడిపోతుందని అధికారులు పేర్కొనగా అలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని సీఎండీ సూచించారు. వార్షిక కోల్ గ్రేడేషన్ ప్రణాళిక ప్రకారం సీమ్‌ల వారీగా బొగ్గు తవ్వకాలు తప్పనిసరిగా చేపట్టాలని ప్రకటించిన గ్రేడ్‌కు అనుగుణంగానే ఉత్పత్తి జరగాలని ఆదేశించారు. ఆఫ్‌లోడింగ్ ప్రాంతాల్లో బ్లాస్టింగ్‌కు ముందు బొగ్గు బెంచీలను పూర్తిగా శుభ్రం చేయాలని బొగ్గు బెంచీలు ఓవర్‌బర్డెన్ బెంచీల మధ్య తగినంత దూరం ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రాయి, షేల్ పొరలను బొగ్గుతో కలపకుండా ప్రత్యేకంగా తవ్వి ఓవర్‌బర్డెన్‌లోనే డంప్ చేయాలని బొగ్గు గ్యాలరీల శుభ్రత ఫైరీ కోల్ నిర్వహణకు రూపొందించిన స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ ను అన్ని ఏరియాల్లో కచ్చితంగా అమలు చేయాలన్నారు. అన్ని ఓపెన్‌కాస్ట్ గనులు, కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్లలో తగిన సంఖ్యలో క్రషర్లు ఏర్పాటు చేసి అవి ఎప్పటికప్పుడు సక్రమంగా పనిచేసేలా నిర్వహించాలని సూచించారు. ప్రతి కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్‌లో రోజువారీ గ్రేడ్‌వారీ బొగ్గు డిస్పాచ్ ప్రణాళికను ముందుగానే రూపొందించి దానిని కచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. ఉత్పత్తి నుంచి డిస్పాచ్ వరకు ప్రతి దశలో నాణ్యత నియంత్రణకు అధికారులు వ్యక్తిగత బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. సింగరేణి బొగ్గు నాణ్యతపై వినియోగదారులకు ఉన్న విశ్వాసాన్ని మరింత బలోపేతం చేయడం ప్రతి అధికారి బాధ్యత అని ప్రకటించిన గ్రేడ్‌కు అనుగుణంగా నాణ్యమైన బొగ్గు సరఫరా చేయడం ద్వారా సంస్థ ప్రతిష్టను మరింత పెంచాలన్నారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్లు ఎల్వీ సూర్యనారాయణ(ఆపరేషన్స్), కె.వెంకటేశ్వర్లు(ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్), ఎం.తిరుమలరావు(ఈ అండ్ ఎం), ఈడీ (కోల్ మూవ్‌మెంట్)బి.వెంకన్న, జీఎం(కో ఆర్డినేషన్, మార్కెటింగ్)టి.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గౌతమ్ మోడల్ స్కూల్, నల్లగండ్ల శాఖలో ఘనంగా ఇన్వెస్టిచర్ వేడుక



**తెలుగుజ్యోతి,శేరిలింగంపల్లి జూలై 19:**

గౌతమ్ మోడల్ స్కూల్ నల్లగండ్ల శాఖలో ఇన్వెస్టిచర్ వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని వివిధ విద్యార్థి నాయకత్వ హోదాలకు ఎంపికైన విద్యార్థులు బాధ్యతలను స్వీకరించారు. పాఠశాల జెండా, హౌస్ జెండాల ఆవిష్కరణ, ప్రతిజ్ఞ స్వీకారం కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల డీన్ భరద్వాజ్ మరియు ప్రిన్సిపాల్ అరుణ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. నాయకత్వ లక్షణాలు విద్యార్థి దశలోనే పెంపొందించుకోవాలని, క్రమశిక్షణ, బాధ్యత, నిజాయితీ, సేవాభావం వంటి విలువలు ప్రతి విద్యార్థిలో ఉండాలని సూచించారు. నాయకత్వం అంటే కేవలం పదవి కాదని, తోటి విద్యార్థులకు ఆదర్శంగా నిలిచి వారిని సత్పథంలో నడిపించడమే నిజమైన నాయకత్వమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని నూతన విద్యార్థి నాయకులను అభినందించారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఉపాధ్యాయులు, సిబ్బందిని పాఠశాల యాజమాన్యం అభినందించింది.

# గోదావరి పుష్కరాల నాటికి దేవస్థానం పునరుద్ధరణ పనులు పూర్తి చేయాలి

**రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**భద్రాద్రి బ్యూరో(తెలుగు జ్యోతి న్యూస్):**



గోదావరి పుష్కరాల నాటికి భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం పునరుద్ధరణ పనులు పూర్తిచేయాలని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఆలయ పునరుద్ధరణ పనుల పర్యవేక్షణకు ప్రత్యేక అధికారిని నియమించాలని ప్రతి 10 రోజులకు ఒకసారి క్షేత్రస్థాయిలో సమీక్ష నిర్వహించాలని సూచించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నాణ్యతా ప్రమాణాలతో పనులు చేపట్టాలని పేర్కొన్నారు. ఆదివారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి స్వామివారిని దర్శించుకుని జరుగుతున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన అనంతరం శ్రీరామనవమి పర్వదినాన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చేతుల మీదుగా భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం పునరుద్ధరణ పనులకు శ్రీకారం చుట్టారని తెలిపారు. ఆలయ పునరుద్ధరణ పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.351 కోట్లు మంజూరు చేసిందని ఆలయ అభివృద్ధి విస్తరణ కోసం అవసరమైన భూసేకరణకు సుమారు రూ.75 కోట్లు వెచ్చించినట్లు తెలిపారు. వచ్చే గోదావరి పుష్కరాల నాటికి పునరుద్ధరణ పనులను వంద శాతం పూర్తి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. భద్రాచలం దేవస్థానం ఆధ్యాత్మిక చారిత్రక ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని ఆలయ పునరుద్ధరణ పనులను ఆగమశాస్త్రాలకు అనుగుణంగా శాస్త్రోక్తంగా చేపడుతున్నామని మంత్రి తెలిపారు. ముఖ్యంగా ఆలయ గోపురాలు పురాతన నిర్మాణాల నాణ్యతను నిపుణులతో పరిశీలించి వాటి ప్రాచీన వైభవానికి ఎలాంటి భంగం కలగకుండా పనులు కొనసాగిస్తున్నట్లు చెప్పారు. స్థానిక ప్రజలు భక్తుల విజ్ఞప్తుల మేరకు అవసరమైన ప్రాంతాల్లో నూతన స్నాన ఘట్లు పనులను కూడా కార్యాచరణలో చేర్చినట్లు చెప్పారు. పునరుద్ధరణ పనుల కారణంగా భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దర్శనం క్యూలైన్లు తాగునీరు పారిశుద్ధ్యం భద్రత తదితర సౌకర్యాలు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో ఇంజినీరింగ్ శాఖ, దేవాదాయ శాఖ అధికారులతో ఆలయ పునరుద్ధరణ పనుల పురోగతిపై మంత్రి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఆలయ పునరుద్ధరణ పనుల పర్యవేక్షణ కోసం ఇంజినీరింగ్ శాఖ నుంచి ప్రత్యేక అధికారిని వెంటనే నియమించాలని దేవాదాయ కమీషనర్ హనుమంతరావు టెలిఫోన్ ద్వారా ఆదేశించారు. దేవాదాయ శాఖ కమిషనర్ ప్రతి 10 రోజులకు ఒకసారి క్షేత్రస్థాయిలో పర్యటించి పనుల పురోగతిని సమీక్షించాలని సూచించారు. వచ్చే గోదావరి పుష్కరాలకు 15 రోజుల ముందుగానే అన్ని పనులు పూర్తయ్యేలా ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. ఒకవైపు పనులు పూర్తయిన తర్వాత మరోవైపు పనులు ప్రారంభించేలా ప్రణాళిక రూపొందించాలని తద్వారా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సూచించారు. ఎక్కువ పనులు చేపట్టాల్సిన ఉత్తర భాగంలో పనులను ప్రాధాన్యతతో ప్రారంభించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. డ్రాయింగ్‌లు డిజైన్‌లు సాంకేతిక అనుమతుల్లో జాప్యానికి తావు ఇవ్వకుండా శాఖల మధ్య సమన్వయంతో పనిచేయాలని సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు. బాధ్యత కలిగిన అధికారులను మాత్రమే పనుల పర్యవేక్షణకు నియమించి వారు నిరంతరం క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అవసరమైన చోట ప్రస్తుతం ఉన్న కార్మికుల కంటే 25 శాతం అదనంగా కార్మికులను నియమించి నిరనంతరం పనులను వేగవంతం చేయాలని రిటైనింగ్ వాల్స్ కాంక్రీట్ నిర్మాణాలు ఇతర మౌలిక వసతుల పనులను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని సూచించారు. రాతి నిర్మాణాలు శిల్పకళా పనులను అనుభవజ్ఞులైన శిల్పులు నిపుణులతోనే చేపట్టి నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించాలని మంత్రి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ ఆలయ పునరుద్ధరణ పనులకు అవసరమైన ఇసుకను చట్టబద్ధంగా అందుబాటులో ఉన్న ప్రాంతాల నుంచి సకాలంలో సరఫరా అయ్యేలా అవసరమైన అనుమతులు జారీ చేస్తామని తెలిపారు. నిర్మాణ పనులకు అన్ని విధాలుగా జిల్లా యంత్రాంగం సహకరిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, జిల్లా పోలీసు సూపరింటెండెంట్ రోహిత్ రాజు, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, భద్రాచలం గ్రామ సర్పంచ్ పూనెం దొర, దేవస్థానం ఈవో దామోదర్ రావు, దేవాదాయ శాఖ అధికారులు, ఆర్కిటెక్ మూర్తి, ఇంజినీరింగ్ శాఖ అధికారులు, దేవస్థానం అధికారులు, ఆలయ అర్చకులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# భూ రీ సర్వే పనుల్లో జాప్యాన్ని ఉపేక్షించేది లేదు

**భూముల రీ సర్వే నిర్ణీత గడువులో పూర్తి చేయాలి**
**రెవెన్యూ అటవీ పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేయాలి**
**సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి**
**శ్రీనివాసగుట్టను ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి**
**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

భద్రాద్రి బ్యూరో(తెలుగు జ్యోతి న్యూస్):



భూముల రీ సర్వే, అటవీ రెవెన్యూ సమస్యల పరిష్కారాన్ని వేగవంతం చేయాలని పనుల్లో జాప్యాన్ని ఉపేక్షించేది లేదని భూముల రీ సర్వే నిర్ణీత గడువులో పూర్తి చేయడానికి రెవెన్యూ అటవీ పోలీసు శాఖలు సమన్వయంతో పనిచేయాలని సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని శ్రీనివాసగుట్టను ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం ఆయన సారపాక ఐటీసీ గెస్ట్ హౌస్‌లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భూముల రీ-సర్వే పనుల పురోగతి, అటవీ రెవెన్యూ భూ సమస్యల పరిష్కారం పోడు భూముల అంశం పాల్వంచ శ్రీనివాసగుట్ట అభివృద్ధిపై జిల్లా అధికారులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు.సమావేశంలో జిల్లాలో 70 గ్రామాల్లో చేపడుతున్న భూముల రీ-సర్వే పనుల పురోగతిని మంత్రి సమీక్షించారు. అధికారులు జిల్లాలో ప్రస్తుతం 14 గ్రామాల్లో రీ-సర్వే పనులు కొనసాగుతుండగా వాటిలో ఐదు గ్రామాల్లో పనులు పూర్తయ్యాయని వివరించారు. మిగిలిన గ్రామాల్లో కూడా నిర్ణీత గడువులో రీ సర్వే పూర్తి చేసేలా కార్యాచరణ చేపట్టాలని మంత్రి ఆదేశించారు.పాల్వంచలో కొనసాగుతున్న సర్వే పనుల పురోగతిపై మంత్రి ప్రత్యేకంగా ఆరా తీశారు. ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసి చాలా కాలం గడిచినా పనులు ఆశించిన స్థాయిలో ముందుకు సాగకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. రీ సర్వే పనుల్లో జాప్యాన్ని పొరపాట్లను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. పనుల్లో జాప్యానికి గల కారణాలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని నిర్ణీత కాలవ్యవధిలో పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. భూముల రీ సర్వే ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా నిబంధనలకు అనుగుణంగా నిర్వహించాలని మంత్రి సూచించారు. జిల్లాలో అందుబాటులో ఉన్న సర్వేయర్లు రోవర్ పరికరాలు వాటి వినియోగం సాంకేతిక సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకుని అవసరమైన చోట అదనపు వనరులు సమకూర్చాలని సూచించారు. జిల్లాలో సమస్యాత్మక ప్రాంతాలను పోలీస్ శాఖ వారు గుర్తించి ఆయా ప్రాంతాల్లో ఉన్న భూ వివాదాలు, అటవీ రెవెన్యూ సమస్యలను సామరస్యపూర్వకంగా చట్టబద్ధంగా పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రెవెన్యూ అటవీ పోలీసు శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేసి భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని సూచించారు. ప్రతి నెలా సమీక్ష సమావేశాలు నిర్వహించి పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

**కొత్తగా పోడు సాగు జరగకుండా చర్యలు తీసుకోవాలి...**

కొత్తగా పోడు సాగు జరగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. గతంలో పోడు సాగు చేస్తున్న వారి సమస్యలను ప్రభుత్వ విధానాలకు అనుగుణంగా మానవీయ కోణంలో పరిశీలించి శాశ్వత పరిష్కారం చూపేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అనంతరం పాల్వంచలోని శ్రీనివాసగుట్ట అభివృద్ధిపై మంత్రి ప్రత్యేకంగా సమీక్షించారు. శ్రీనివాసగుట్టపై వెలసిన శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయానికి భక్తులు సులభంగా చేరుకునే విధంగా రహదారి నిర్మాణానికి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అలాగే శ్రీనివాసగుట్ట ప్రాంతాన్ని ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసేలా సమగ్ర ప్రణాళిక రూపొందించి అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ జిల్లాలో భూముల రీ సర్వే అటవీ రెవెన్యూ సమస్యల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను మంత్రికి వివరించారు. జిల్లాలో దశలవారీగా రీ సర్వే పనులు కొనసాగుతున్నాయని ప్రస్తుతం 14 గ్రామాల్లో పనులు చేపట్టగా ఐదు గ్రామాల్లో పూర్తయ్యాయని తెలిపారు. మిగిలిన గ్రామాల్లో కూడా నిర్ణీత గడువులో సర్వే పూర్తి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించి అమలు చేస్తున్నామని చెప్పారు. రెవెన్యూ అటవీ పోలీసు శాఖల సమన్వయంతో భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా రీ సర్వే ప్రక్రియ నిర్వహిస్తున్నామని కలెక్టర్ వివరించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి సిద్ధార్థ విక్రమ్ సింగ్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, అశ్వరావుపేట ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, భద్రాచలం ఐటిడిఏ పిఓ రాహుల్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట,అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా రెవెన్యూ అధికారి పద్మావతి, కొత్తగూడెం ఆర్డీవో మధు, డివిజనల్ అటవీ అధికారులు, రెవెన్యూ, అటవీ, పోలీసు శాఖల అధికారులు, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన హక్కుల సాధనకు కదలాలి

**ఏజెన్సీ చట్టాల పటిష్టంకోసం సమిష్టిగా ఉద్యమించాలి**
**పోడు సాగుదారులపై దాడులు నిర్బంధాలను ప్రతిఘటించాలి**
**అటవీ హక్కులను పరిరక్షణ**
**పోరాటాలతోనే సమస్యలు పరిష్కారమవుతాయి**
**అఖిలభారత ఆదివాసి మహాసభ ఇంచార్జి అని రాజా**

భద్రాద్రి బ్యూరో/పాల్వంచ(తెలుగు జ్యోతి న్యూస్):



గిరిజన హక్కుల సాధనకు, ఏజెన్సీ చట్టాల పరిరక్షణకు గిరిజన లోకం ఐక్యంగా కదలాల్సిన అవసరం ఉందని అఖిలభారత ఆదివాసి మహాసభ ఇంచార్జి అని రాజా పిలుపునిచ్చారు. తెలంగాణ గిరిజన సమాఖ్య(టీజీఎస్) రాష్ట్ర తృతీయ మహాసభల సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచలోని లారీ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హాల్ అమరజీవి సోయం రంగులు నగర్ టాను నాయక్ ప్రాంగణంలో ఆదివారం అత్యంత ఉత్సాహంగా రెండో రోజు ప్రతినిధుల సభ జరిగింది. టీజీఎస్ పతాకాన్ని గిరిజన సమాఖ్య రాష్ట్ర నాయకులు కల్లూరు వెంకటేశ్వరరావు ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ పాలకుల ప్రజావ్యతిరేక విధానాల వల్ల గిరిజన ప్రాంతాల్లో హక్కులు కాలరాయబడుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. తరతరాలుగా అడవిని నమ్ముకుని బతుకుతున్న గిరిజన బిడ్డలను భూములకు దూరం చేసే కుట్రలను తిప్పికొట్టాలన్నారు. పోడు సాగుదారులకు పూర్తి రక్షణ కల్పించే వరకు, గిరిజన సంక్షేమం సిద్ధించే వరకు రాజీలేని పోరాటాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు.

**గిరిజన హక్కుల రక్షణకు సిద్ధమవ్వాలి..**

ఐక్య ఉద్యమాలతోనే గిరిజన హక్కుల రక్షణ న్యాయం సాధ్యమవుతుందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ప్రతినిధుల సభలో ఆయన మాట్లాడుతూ పాలకుల అణచివేత వైఖరిని గిరిజన లోకం ఐక్యంగా ఎదుర్కోవాలన్నారు. గిరిజన భూములపై ఎలాంటి నిర్బంధాలను పెట్టినా సహించేది లేదని అడవిపై సర్వహక్కులు గిరిజనులవేనని స్పష్టం చేశారు. రాబోయే రోజుల్లో ప్రజా పక్షాన ఉంటూ బలమైన ఉద్యమాలను నిర్మించి గిరిజన బిడ్డలకు పూర్తి అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. గిరిజన సమాఖ్య బలోపేతం ద్వారానే సమస్యల పరిష్కారం సాధ్యమవుతుందని రాష్ట్ర టీజీఎస్ ప్రధాన కార్యదర్శి అంజయ నాయక్ పేర్కొన్నారు. ప్రతినిధుల సభలో ఆయన కార్యదర్శి నివేదికను ప్రవేశపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత కాలంగా గిరిజన హక్కుల కోసం చేసిన ఉద్యమాలను భవిష్యత్తు కార్యాచరణను నివేదికలో పొందుపరిచామన్నారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న పోడు భూముల పట్టాల పంపిణీని తక్షణమే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పన విద్యా వైద్య రంగాల బలో పేతం కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టాలన్నారు. అనంతరం ప్రవేశపెట్టిన నివేదికపై ప్రతినిధులు సుదీర్ఘంగా చర్చించి పలు అంశాలపై మహాసభలో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపారు. పోలవరం పేరుతో ఆదివాసీల జల సమాధి పోలవరం ప్రాజెక్టు పేరుతో సుమారు రెండు లక్షల మంది ఆదివాసీలను జల సమాధి చేస్తున్నారని తరతరాలుగా అడవిని నమ్ముకుని జీవనం సాగిస్తున్న అమాయకులను అభివృద్ధి పేరుతో అడవుల నుండి దూరం చేసి సహజ వనరులను కొల్లగొట్టేందుకు పాలకులు ప్రయత్నిస్తున్నారని సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా మండిపడ్డారు. గిరిజన హక్కుల సాధన కోసం ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు రామ్మూర్తి నాయక్, అంజయ్య నాయక్, సిపిఐ టిజిఎస్ నాయకులు ముత్యాల విశ్వనాథం, మేయర్ మూడ్ గణేష్, నరాటి ప్రసాద్, సలిగంటి శ్రీనివాస్, కంచర్ల జమలయ్య, వి.పూర్ణచంద్రరావు, అడుసుమిల్లి సాయిబాబా, భూక్య దశ్రు, ఉప్పు శెట్టి రాహుల్, భూక్య శ్రీనివాస్, సోందే కుటుంబరావు, వెంకట్ రాష్ట్ర జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తెర్పోల్ గ్రామంలో మురికి కాలువలపై మరియు గడ్డి, దోమల నివారణ మందు పిచికారి చేయించిన సర్పంచ్ సతీష్.



తెలుగు జ్యోతి దినపత్రిక 19 జూలై సంగారెడ్డి ప్రతినిధి.

కొండాపూర్ మండలం తెర్పోల్ గ్రామంలో మురికి కాలువలపై దోమల నివారణ మందు పిచికారి చేయించిన గ్రామ సర్పంచ్ సతీష్ ముదిరాజ్ , గడ్డి మరియు ముళ్ళ పొదలపై క్రిమిసంహారక మందులు పిచికారి చేయించారు. వర్షాకాలం సీజన్ కాబట్టి దోమ కాటు వలన అనారోగ్య పాలు కాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టిన తెర్పోల్ గ్రామపంచాయతీ సర్పంచ్ సత్యనారాయణ ,మరియు ఉప సర్పంచ్ బి మల్లేష్, పంచాయతీ సభ్యులు, దోమల మందు గ్రామంలో పిచికారి చేయించినందుకు గ్రామ ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## పీవీ సింధుకు పల్లపోతు వాసు అభినందనలు

భద్రాద్రి కొత్తగూడెం(తెలుగు జ్యోతి న్యూస్):



జపాన్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ విజేతగా నిలిచిన భారత స్టార్ షట్లర్ పివి.సింధుకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా హాకీ అసోసియేషన్ చైర్మన్ పల్లపోతు శ్రీనివాసు(వాసు) హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జపాన్ ఓపెన్ టైటిల్‌ను గెలిచి తొలి భారత మహిళా షట్లర్‌గా సింధు చరిత్ర సృష్టించిందని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఆమె ఇంకా భారత క్రీడా రంగానికి మరిన్ని విజయాలు అందించాలని ఆకాంక్షించారు.

## మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సాంస్కృతిక సేన జిల్లా అధ్యక్షుడిగా దుడ్డు రాహుల్ నియామకం

**కొలన్ హనుమంత్ రెడ్డిని కలిసిన సాంస్కృతి సేన నూతన కమిటీ సభ్యులు**

నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి జులై 18



మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన సాంస్కృతిక సేన జిల్లా అధ్యక్షుడిగా దుడ్డు రాహుల్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా కొదమగుండ్ల అమృతయ్య, జిల్లా ఉపాధ్యక్షుడిగా పోచంపల్లి బాలరాజు ను నియమించడంతో వారు ఆదివారం మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చేతుల మీదుగా నియామక పత్రాలను అందుకున్నారు. అనంతరం నూతనంగా నియమితులైన నాయకులకు శుభాకాంక్షలు తెలియజేసి, పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేయాలని ఆకాంక్షించారు.

# కుమ్మర్ల బోనాల పండుగలో పాల్గొన్న డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి.



**ఆషాడ మాసం సందర్భంగా సంగారెడ్డి**
**(ఎఫ్ ఆర్ ఎస్ ఎల్లమ్మ కు) తొలి బోనం సమర్పించిన కుమ్మర్లు..**

తెలుగు జ్యోతి దినపత్రిక జులై 19 సంగారెడ్డి స్టాఫ్ రిపోర్టర్.





సంగారెడ్డి జిల్లా, సంగారెడ్డి పట్టణంలో ఆషాడ మాసం సందర్భంగా బోనాల ఉత్సవాలు మొదలయ్యాయి. ఆన వాయితిగా ఎఫ్ ఆర్ ఎఫ్ ఎల్లమ్మ తల్లికి కుమ్మర్లు తొలి బోనం సమర్పించారు. ఐబి నుండి మొదలుకొని ఎల్లమ్మ గుడి వరకు బోనాలను ఊరేగించారు. సంగారెడ్డి జిల్లా డిసిసి అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి ఈ బోనాల ఉత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తూర్పు నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ఆషాడ మాసం అత్యంత పవిత్రమైన మాసం అన్నారు. ఆషాడ మాసం సందర్భంగా అత్యంత భక్తి శ్రద్ధలతో అమ్మవారికి బోనాలు సమర్పించడం తరతరాలుగా వస్తున్న ఆచారం అన్నారు. ఈ కార్యక్రమంలో టిపి సిసి ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత కిషన్, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు కిరణ్ గౌడ్, కౌన్సిలర్ శైలేష్ రెడ్డి, అశ్విన్ కుమార్ కౌన్సిలర్, కాంగ్రెస్ నాయకులు శ్రీశైలం కుమ్మరి సంఘం నాయకులు, సంగం పెద్దలు, భక్తులు, మహిళా మణులు పాల్గొన్నారు.

# ప్రజలకు నాణ్యమైన విద్యుత్ సరఫరా









**సింగరేణి అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది**
**రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క**
**రొంపేడు గ్రామంలో 33/11 కెవి విద్యుత్ ఉపకేంద్రానికి శంకుస్థాపన**
**నూతన 33/11కెవి విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించి ప్రజలకు అంకితం**

**భద్రాద్రి బ్యూరో(తెలుగు జ్యోతి న్యూస్):**

ప్రజలకు నాణ్యమైన అంతరాయం లేని విద్యుత్ సరఫరాను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. విద్యుత్ డిమాండ్‌కు అనుగుణంగా మౌలిక సదుపాయాల విస్తరణకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొంటూ సింగరేణి అభివృద్ధి ఉద్యోగుల సంక్షేమం గిరిజన ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పర్యటనకు విచ్చేసిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు జిల్లా కలెక్టర్ అంకిత్ మర్యాదపూర్వకంగా పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి ఇల్లందు మండలం రొంపేడు గ్రామంలో నూతనంగా 3కోట్ల 25 లక్షల అంచనా వ్యయంతో ఏర్పాటు చేయనున్న 33/11కెవి విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయగా, టేకులపల్లి మండలం ముత్యాలంపాడు క్రాస్ రోడ్ వద్ద నూతనంగా నిర్మించిన 33/11కెవి విద్యుత్ ఉపకేంద్రాన్ని ప్రారంభించి ప్రజలకు అంకితం చేశారు.ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందించేందుకు కట్టుబడి ఉందన్నారు. రాష్ట్రంలో పెరుగుతున్న విద్యుత్ అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తి ప్రసారం పంపిణీ వ్యవస్థలను బలోపేతం చేస్తూ విద్యుత్ మౌలిక సదుపాయాలను వేగంగా విస్తరిస్తున్నట్లు తెలిపారు. కొత్త విద్యుత్ ఉపకేంద్రాల ఏర్పాటు విద్యుత్ లైన్ల ఆధునికీకరణ ట్రాన్స్‌ఫార్మర్ల సామర్థ్యాల పెంపు వంటి కార్యక్రమాలను ప్రాధాన్యతతో అమలు చేస్తున్నట్లు తెలిపారు.తెలంగాణ అభివృద్ధిలో సింగరేణి సంస్థ కీలక పాత్ర పోషిస్తోందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సంస్థ అభివృద్ధి ఉత్పత్తి సామర్థ్యాల పెంపు ఉద్యోగుల సంక్షేమం భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా బొగ్గు వనరుల వినియోగం కోసం ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపడుతోందన్నారు. సింగరేణి ప్రాజెక్టుల ప్రభావిత నిర్వాసితులకు న్యాయం చేయడంతో పాటు ఉద్యోగుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని చెప్పారు. సింగరేణి కార్మికులతో పాటు విద్యుత్ రంగ సంస్థల ఉద్యోగుల భద్రత కోసం ప్రమాద బీమా పథకాలు అమలు చేస్తున్నామని ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రూ. 1.20 కోట్ల ప్రమాద బీమా రక్షణ కల్పిస్తున్నట్లు తెలిపారు.గిరిజన ప్రాంతాల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం ఎస్టీ సబ్‌ప్లాన్ ద్వారా విస్తృత కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. పోడు భూముల హక్కులు పొందిన గిరిజన రైతుల వ్యవసాయాభివృద్ధి కోసం ఇందిరా సౌర గిరి జల వికాసం పథకం ద్వారా ఉచిత సౌర విద్యుత్ బోర్ బావులు పంపుసెట్లు డ్రిప్ స్ప్రింక్లర్ ఇరిగేషన్ సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వివరించారు. వాతావరణ పరిస్థితుల్లో వస్తున్న మార్పుల కారణంగా రాష్ట్రంలో విద్యుత్ వినియోగం గణనీయంగా పెరుగుతున్నప్పటికీ ప్రజలకు ఎలాంటి అంతరాయం కలగకుండా నిరంతర విద్యుత్ సరఫరా అందించేలా విద్యుత్ శాఖ అప్రమత్తంగా పనిచేస్తోందన్నారు. విద్యుత్ సమస్యల పరిష్కారానికి 1912 టోల్ ఫ్రీ సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేస్తున్నామని తెలిపారు. వైద్యరంగంలోని 108 అత్యవసర సేవల తరహాలో విద్యుత్ శాఖలో ప్రవేశపెట్టిన 'పవర్ అంబులెన్స్' సేవల ద్వారా ట్రాన్స్‌ఫార్మర్లు వైర్లు అవసరమైన పరికరాలు సాంకేతిక సిబ్బందితో కూడిన ప్రత్యేక బృందాలు వెంటనే ఘటనాస్థలానికి చేరుకుని విద్యుత్ సరఫరాను పునరుద్ధరిస్తున్నాయని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా 165 పవర్ అంబులెన్స్‌లు ప్రజలకు సేవలందిస్తున్నట్లు వెల్లడించారు. ఎల్‌నినో ప్రభావంపై శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్న నేపథ్యంలో అన్ని శాఖలు ముందస్తు కార్యాచరణతో సిద్ధంగా ఉండాలని ఉప ముఖ్యమంత్రి సూచించారు. తాగునీటి వనరుల పరిరక్షణ వన్యప్రాణులకు నీటి లభ్యత వ్యవసాయ రంగానికి అవసరమైన చర్యలు విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. ప్రజల్లో అవగాహన కల్పించడంలో మీడియా అధికారులు ప్రజాప్రతినిధులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో విద్యుత్ మౌలిక సదుపాయాల విస్తరణకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. రొంపేడు, ముత్యాలంపాడు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన నూతన విద్యుత్ ఉపకేంద్రాల ద్వారా విద్యుత్ సరఫరా వ్యవస్థ మరింత బలోపేతమై విద్యుత్ లోడ్ సమతుల్యం కావడంతో పాటు వినియోగదారులకు నాణ్యమైన అంతరాయం లేని విద్యుత్ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న విద్యుత్ మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు జిల్లా యంత్రాంగం విద్యుత్ శాఖ అధికారులతో సమన్వయంగా పనిచేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమాల్లో ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (టీజీఎన్‌పీడీసీఎల్) చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ వరుణ్ రెడ్డి, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, వైరా శాసనసభ్యులు రామదాస్ నాయక్, సింగరేణి, విద్యుత్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కాంగ్రెస్ యువనాయకుడు మిరియాల ప్రీతం జన్మదిన వేడుకలు






**తెలుగుజ్యోతి శేరిలింగంపల్లి, జూలై 19:**

శేరిలింగంపల్లి నియోజకవర్గం చందానగర్‌లో కాంగ్రెస్ యువనాయకుడు మిరియాల ప్రీతం జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ పార్లమెంట్ సభ్యుడు వి. హనుమంతరావు, టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్ గౌడ్, పీసీసీ ప్రధాన కార్యదర్శి ఆర్. లక్ష్మణ్ యాదవ్, పటాన్‌చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, సీనియర్ నాయకుడు మిరియాల రాఘవరావు హాజరై జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా శేరిలింగంపల్లి మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ ప్రీతంకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు.మాజీ కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ మాట్లాడుతూ, యువనాయకుడు మిరియాల ప్రీతం ప్రజా సేవలో ముందుండి యువతకు ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. డివిజన్ అభివృద్ధికి యువ నాయకత్వం ఎంతో అవసరమని, ప్రీతం వంటి యువకులు ప్రజాసేవలో మరింత ముందుకు రావాలని ఆకాంక్షించారు. నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవిస్తూ రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు సోమదాస్, రవీందర్ రావు, మోహన్ గౌడ్, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, శ్రీనివాస్ రాజ్ ముదిరాజ్, వినయ్ గౌడ్తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వ్యాపారవేత్తలు, ప్రముఖులు పాల్గొన్నారు.

## వైద్య సేవలు సరే.. సమస్యలు తీర్చేదెన్నడు?

**పాత కొత్తగూడెం వైద్యశాలకు సౌకర్యాలు కల్పించాలి**
**ప్రహరీ గోడ కూలి రెండు సంవత్సరాలు**
**కారణంగా లోపల పశువుల సంచారం**
**నాటిన చెట్లను మింగేస్తున్న పశువులు**
**కనిపించని పచ్చదనం.. పట్టించుకునేది ఎవరు?**

**భద్రాద్రి కొత్తగూడెం(తెలుగు జ్యోతి న్యూస్):**



కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాత కొత్తగూడెం పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సేవలు అద్భుతంగా ఉన్నప్పటికీ సమస్యలు మాత్రం పరిష్కారానికి నోచుకోవడం లేదని సందర్శకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆస్పత్రికి సంబంధించిన ప్రహరీ గోడ కూలిపోయి రెండు సంవత్సరాలు కావస్తున్నప్పటికీ ఇంతవరకు దానికి మరమ్మత్తులు చేయలేని దుస్థితి నెలకొందని ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రహరీ లేని కారణంగా లోపలికి పశువులు వచ్చి గతంలో నాటిన చెట్లను తినడం వల్ల పచ్చదనం కనుమరుగవుతుందని పలువురు పేర్కొంటున్నారు. అదేవిధంగా వాటర్ పైప్లైన్ కూడా పగిలిపోయి కనిపిస్తుంది. మంచినీటి ట్యాంకు ఉన్న దానికి నీటి సరఫరా కాక అలంకారప్రాయంగా నిలిచిపోయింది. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం బిల్డింగ్ సైతం వర్షానికి కురుస్తుంది. ఫలితంగా మందుల విలువచేసే గదిలో వర్షపు నీరు చేరి మందులు తడిసిపోతున్న పరిస్థితి నెలకొంది. ప్రధానంగా ఆరోగ్య కేంద్ర భవనానికి మరమ్మత్తులు నిర్వహించడంతోపాటు కూలిపోయిన ప్రహరి గోడను వెంటనే నిర్మాణం చేపట్టి సమస్యను పరిష్కరించాలని ఆసుపత్రికి వచ్చే సందర్శకులు అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

**బడ్జెట్ కేటాయించాలి...**

ఆరోగ్య సిబ్బంది చిత్తశుద్ధితో ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నప్పటికీ ఆరోగ్య కేంద్రానికి సమస్యల తాకిడి ఉందని సందర్శకులు ఆరోపిస్తున్నారు. ఆసుపత్రి అభివృద్ధికి ప్రభుత్వం, ఆరోగ్యశాఖ అధికారులు ప్రత్యేక బడ్జెట్ను కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఆసుపత్రిలో వివిధ అవసరాలు నిమిత్తం స్టేషనరీ అవసరం ఉంటుంది. ఈ స్టేషనరీని కొనుగోలు చేయాలంటే బడ్జెట్ లేదు. ఈ విషయాన్ని ఆరోగ్య శాఖ అధికారులు దృష్టిలో పెట్టుకొని బడ్జెట్ కేటాయించాలని సందర్శకులు విజ్ఞప్తి చేస్తున్నారు.






**హెల్త్ సెంటర్ ను అభివృద్ధి చేయండి..**

పాత కొత్తగూడెంలోని ఆరోగ్య కేంద్రాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయాలని సామాజిక కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు. కరోనా సమయంలో ఈ ఆస్పత్రి అనేకమందికి సేవలు అందించిందని అలాంటి ఆసుపత్రిని ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా నెలకొన్న సమస్యలను పరిష్కరించడంతోపాటు నిధులు ఇవ్వాలని కోరుతున్నారు. ఆరోగ్య కేంద్రాన్ని పూర్తిగా "రీ మోడలింగ్" చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్తలు డిమాండ్ చేస్తున్నారు.



Printer, publisher and Owned by DUVVALA SHEKAR YADAV, Published from PLOT NO, 427, H NO 6-1-4, PRASHANTH NAGAR, MIYAPUR, HYDERABAD, TELANGANA - 500049.
Printed from NALIVELI EXPRESS, MAIN ROAD, PATTIKONDA, KURNOOL, ANDHRA PRADESH - 518380. Editor: DUVVALA SHEKAR YADAV, PRGI NO TGTEL/25/A2223

# పేదింటి బిడ్డల పెద్దదిక్కు శాంతి ఫౌండేషన్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర భీమ్ ఆర్మీ చీఫ్ సిద్దు రావణ్.





**తెలుగు జ్యోతి దినపత్రిక జులై 19 సంగారెడ్డి ప్రతినిధి.**

సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం, కోహిర్ మండలం, చింతల గట్టు గ్రామపంచాయతీ పరిధిలో బహుజనుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మొదటగా పూలమాలవేసి అంబేద్కర్ ఆశీస్సులతో దర్గాను సందర్శించి, చర్చికి వెళ్లి, దైవానుగ్రహం పొంది పోచమ్మ తల్లి అనుగ్రహం పొందడం జరిగింది. మన ఊరు మన బిడ్డ మన స్థానికుడు మన అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా తల్లి పేరున కొడుకు నిర్మించిన అద్భుతమైన రూపకల్పననే ఈ శాంతి ఫౌండేషన్. కోల్పోయిన దాని విలువ ఎంత అనేది పోగొట్టుకున్న వాళ్లకే తెలుస్తుందని ఈ సందర్భంగా తన తల్లి శాంతమ్మ ను జ్ఞాపకం చేసుకున్నారు. మనం ఎవరికి ఏది ఇస్తామో తిరిగి అదే మనకు వస్తుందని కన్నతల్లి ఆశయం నెరవేర్చడంలో నిజమైన విజయం ఉందని చింతల గట్టు గ్రామపంచాయతీ దగ్గర జరిగిన సమావేశంలో శాంతి ఫౌండేషన్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర బీమ్ ఆర్మీ చీఫ్ సిద్దు రావణ్ అన్నారు. దానం చేసే చేతులే సమాజానికి నిజమైన సంపదని పేదింటి బిడ్డలకు పెద్దది ఎక్కువ నిస్వార్థమైన సేవ ప్రేమికుడిగా మీ ముందుకు ఈ చిరుకానుకలు తీసుకురావడం జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా శాంతి ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామంలో కడు పేద కుటుంబాలకు నిత్యవసర వస్తువులు మరియు బియ్యం పంపిణీ ,రోజువారి అవసరాల నిమిత్తం ఆర్థిక సాయం కూడా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు కళాకారులు డప్పుల దరువులతో ఆటపాటలతో గ్రామంలో ఉన్న అన్ని కులాలను ఏకం చేస్తూ ఆల్హాదకరమైన వాతావరణంలో ఈ కార్యక్రమం విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ విద్యాసాగర్, ఉపసర్పంచ్ ఖలీల్ భాషా, మరియు వార్డు సభ్యులు యువకులు గ్రామస్తులు మరియు బీమ్ ఆర్మీ టీం సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శాంతి ఫౌండేషన్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర బీఈ ఆర్మీ చీఫ్ సిద్దు రావణ్ ను సర్పంచ్ మరియు



పంచాయతీ సభ్యులు , కుల మతాలకతీతంగా గ్రామ ప్రజలు ఘనంగా సన్మానం చేయడం జరిగింది.

# పంజాగుట్టలో భక్త రామదాసు సంకీర్తనా వైభవం

**గురుశ్రీ డి. శేషాచారి శిష్య బృందం అద్భుత గానం .**

**తెలుగు జ్యోతి జూలై 19 హైదరాబాద్:**





మహానగరంలో భక్త రామదాసు కీర్తనల మధుర గానం వెల్లివిరిసింది. శ్రీ భక్త రామదాసు పరమ భక్తితో నిర్మించిన భద్రాచల దివ్యక్షేత్రాన్ని స్ఫురింపజేస్తూ కళాకారులు ఆలపించిన "ఇదిగో భద్రాద్రి" కీర్తన నగర భక్తులను మైమరపించింది. శ్రీరామునిపై భక్త రామదాసు రచించిన ఎన్నో మహత్తర కీర్తనలు నేడు ప్రపంచవ్యాప్తంగా సంగీత విద్వాంసులచే ఆలపించబడుతున్నాయి.ఈ సంప్రదాయాన్ని, రామదాసు సంకీర్తనా వైభవాన్ని మరింతగా ప్రచారంలోకి తీసుకురావడానికి సంగీత కళారత్న, సంగీత నాటక అకాడమీ పురస్కార గ్రహీత, గురురత్న శ్రీ డి. శేషాచారి గారు (హైదరాబాద్ బ్రదర్స్) ప్రత్యక్ష శిష్యులు ఒక గొప్ప చొరవ తీసుకున్నారు. ఆయన విలక్షణమైన కర్నాటక సంగీత శైలిని, వారసత్వాన్ని కొనసాగిస్తూ ఈ శిష్య బృందం జంట నగరాల్లోని సంగీత ప్రియులకు ఆ మధురమైన అనుభూతిని పంచుతోంది. నిన్న పంజాగుట్టలోని శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో జరిగిన ప్రదర్శనలో సౌరాష్ట్ర రాగంలో ఆలపించిన "తక్కువేమి మనకు రాముడు ఒక్కడుండు వరకు" కీర్తన శ్రోతలను ఎంతగానో ఆకట్టుకోగా, సావేరి రాగంలో సాగిన "సీతా రామస్వామి నే చేసిన నేరములేమి" కీర్తన శ్రీరాముడిని ప్రశ్నిస్తున్నట్లుగా ఎంతో హుషారుగా సాగి అలరించింది.నెలకు ఒక కార్యక్రమం – – తదుపరి ప్రదర్శన ఆగస్టు 9న సాయంత్రం 5:30 గంటలకు:ఈ బృందం హైదరాబాద్‌లోని వివిధ ప్రాంతాలలో ప్రతి నెలా భక్త రామదాసు సంకీర్తనల కార్యక్రమాలను నిర్వహించనుంది. భవిష్యత్తులో ఈ వేదికలపై శ్రీ త్యాగరాజ ఉత్సవ సంప్రదాయ కీర్తనలు, శ్రీ నవవర్ణ కీర్తనలు, శ్రీ నవరత్న నరసింహస్వామి కీర్తనలను కూడా జోడించి విస్తృతంగా ప్రచారం చేయనున్నట్లు శ్రీ శేషాచారి గారి కుమార్తె శ్రీమతి డి. అర్చన తెలిపారు. యువతకు, సంగీత అభిలాషులకు భారతీయ కర్నాటక సంగీత సంస్కృతిని అందించేందుకు వర్క్‌షాప్‌లు కూడా నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు.ఈ సిరీస్‌లో తదుపరి కార్యక్రమం ఆగస్టు 9వ తేదీన సాయంత్రం 5:30 గంటలకు నల్లకుంటలోని శ్రీ శృంగేరి శంకర మఠంలో జరగనుంది.

# ఆషాడ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్.

**పద్మశాలి సంఘం ఆషాడ విందు ఎల్లమ్మ**

**అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన చింత ప్రభాకర్.**

**తెలుగు జ్యోతి దినపత్రిక 19 జూలై సంగారెడ్డి ప్రతినిధి.**

సంగారెడ్డి జిల్లా ,సంగారెడ్డి పట్టణంలో ఆషాడ మాసం సందర్భంగా నిర్వహించిన పలు ఆధ్యాత్మిక, సామాజిక కార్యక్రమాల్లో సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొన్నారు. మొదటగా పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆషాడ విందు భోజన కార్యక్రమంలో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం పెద్దలను, సంఘ సభ్యులను ఆప్యాయంగా పలకరించి ఆషాడ మాస శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో ఐక్యత, సాంప్రదాయాల పరిరక్షణకు ఎటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అనంతరం ఆషాడశీ సందర్భంగా మల్కాపూర్ ఎల్లమ్మ దేవాలయం వద్ద మల్కాపూర్ గౌడ సంఘం మాజీ అధ్యక్షులు గజ్జల ఆంజనేయులు గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎల్లమ్మ బోనాల వేడుకల్లో ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ పాల్గొన్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి , అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకున్నాడు .బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ సి డి సి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, చింతా సాయినాథ్ బి ఆర్ ఎస్ యువ నాయకులు, కే శ్రీధర్ రెడ్డి, రామప్ప, జలంధర్ రావు ,అంజాద్, వాజిద్ తో పాటు పద్మశాలి సంఘం గౌడ సంఘం నాయకులు భక్తులు, స్థానిక ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## కొత్తగూడెం పాల్వంచ సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది





**- మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**- 14 కోట్లతో దమ్మపేట పాల్వంచ నాలుగు లైన్ల రహదారి విస్తరణకు శంకుస్థాపన**

**భద్రాద్రి బ్యూరో(తెలుగు జ్యోతి న్యూస్):**

కొత్తగూడెం పాల్వంచ సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దమ్మపేట పాల్వంచ ప్రధాన రహదారిలో జిల్లా ఖనిజ ఫౌండేషన్ ట్రస్ట్ (డీఎంఎఫ్‌టీ) నిధుల ద్వారా రూ.14 కోట్ల నిర్మాణ వ్యయంతో సుమారు రెండున్నర కిలోమీటర్ల మేర రెండు లైన్ల రహదారిని నాలుగు లైన్ల రహదారిగా విస్తరించే పనులకు రాష్ట్ర రెవెన్యూ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ అంకిత్‌తో కలిసి ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇవ్వడమే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పేదల సంక్షేమ కార్యక్రమాలను నిరంతరంగా అమలు చేస్తూనే మౌలిక వసతుల అభివృద్ధి పనులను కూడా వేగవంతంగా చేపడుతున్నామని తెలిపారు. అదే క్రమంలో కొత్తగూడెం పాల్వంచ ప్రాంతంలో రహదారులు పట్టణ మౌలిక సదుపాయాలు పారిశ్రామికాభివృద్ధి వంటి అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నామని భవిష్యత్తులో కూడా స్థానిక శాసనసభ్యులతో కలిసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అభివృద్ధి పనులు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. పాల్వంచతో పాటు అశ్వారావుపేట, సత్తుపల్లి నియోజకవర్గాల ప్రజలు కూడా ఈ రహదారిపై ఆధారపడుతున్నందున అత్యవసరంగా డీఎంఎఫ్‌టీ నిధుల నుంచి రూ.14 కోట్లను మంజూరు చేసి నాలుగు లైన్ల రహదారిగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. పనులను నాణ్యతతో నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తూ గురుకుల ఆశ్రమ విద్యాసంస్థల్లో డైట్ ఛార్జీలను పెంచడంతో పాటు రాష్ట్రంలో పారదర్శకంగా సుమారు 70 వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించినట్లు మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో

**కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, జిల్లా కలెక్టర్ అంకిత్,** కొత్తగూడెం కార్పొరేషన్ మేయర్ మూడ్ గణేష్, డిప్యూటీ మేయర్ సిరిపురపు లలిత కుమారి, కార్పొరేషన్ కమిషనర్ సుజాత, స్థానిక సంస్థలకు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్టీవో మధు, ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, స్థానిక నాయకులు ప్రజలు పాల్గొన్నారు.

## మద్యం మత్తులో కారు బీభత్సం.. యువ రైతు మృతి

**అమీన్‌పూర్, జూలై 19: తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నె ప్రసాద్**

మద్యం సేవించి నిర్లక్ష్యంగా కారు నడిపిన డ్రైవర్ కారణంగా ఘోర ప్రమాదం.. డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలో 92 మిల్లీగ్రాముల మద్యం శాతం నమోదు.. నిందితుడిపై కఠిన చర్యలు కోరిన కుటుంబ సభ్యులుసంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం మత్తులో కారు నడిపిన ఓ వ్యక్తి నిర్లక్ష్యానికి అమాయక యువకుడు బలైన విషాద ఘటన చోటుచేసుకుంది. ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన యువకుడు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందగా, ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.పోలీసులకు అందిన ఫిర్యాదు వివరాల ప్రకారం, నిజామాబాద్ జిల్లా జక్రాన్‌పల్లి మండలం మునిపల్లి గ్రామానికి చెందిన ముసుగు సందీప్ (29) వ్యవసాయం చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. శనివారం రాత్రి తన స్నేహితుడు దండు సాయినాథ్ రెడ్డితో కలిసి టీజీ 16 డీ 0493 నంబరు గల ద్విచక్ర వాహనంపై గండిగూడెం వైపు నుంచి చిట్కుల్ వైపు వెళ్తున్నాడు.ఈ క్రమంలో గండిగూడెం అంగన్‌వాడీ పాఠశాల సమీపంలోని ఔటర్ రింగ్ రోడ్డు సేవా మార్గంపై గండిగూడెం చౌరస్తా వద్ద అదే దారిలో వెనుక నుంచి వేగంగా వచ్చిన టీజీ 15 బీబీ 0483 నంబరు గల నిస్సాన్ కారు ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది. కారు డ్రైవర్ రామాపురం కార్తీక్ రెడ్డి అతివేగంగా, అత్యంత నిర్లక్ష్యంగా వాహనం నడపడం వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు కుటుంబ సభ్యులు ఆరోపించారు.ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ముసుగు సందీప్‌ను తొలుత గండిగూడెంలోని పీబీఆర్ ఆస్పత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం పరిస్థితి విషమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం బాచుపల్లిలోని మమత ఆస్పత్రికి తరలించారు. వైద్యులు ఎంత ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోవడంతో ఆదివారం తెల్లవారుజామున సుమారు 12.30 గంటల సమయంలో చికిత్స పొందుతూ సందీప్ మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు.ఘటన సమాచారం అందుకున్న అమీన్‌పూర్ పోలీసులు వెంటనే ప్రమాద స్థలానికి చేరుకుని కారు డ్రైవర్ రామాపురం కార్తీక్ రెడ్డికి మద్యం సేవించి వాహనం నడిపాడా లేదా అనే విషయాన్ని నిర్ధారించేందుకు మద్యం మత్తు పరీక్ష నిర్వహించారు. ఈ పరీక్షలో అతని రక్తంలో 100 మిల్లీలీటర్లకు 92 మిల్లీగ్రాముల మద్యం శాతం నమోదైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. దీంతో మద్యం మత్తులోనే కారు నడిపి ప్రమాదానికి కారణమైనట్లు కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు.మృతుడి సోదరి ముసుగు మీనా అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తూ, మద్యం సేవించి నిర్లక్ష్యంగా కారు నడిపి తన తమ్ముడి ప్రాణాలు తీసిన డ్రైవర్‌పై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, తమ కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు.ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి, ప్రమాదానికి సంబంధించిన అన్ని కోణాల్లో దర్యాప్తు చేపట్టినట్లు తెలిసింది. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అమాయకుల ప్రాణాలు బలవుతున్నాయని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు పోలీసు శాఖను కోరుతున్నారు.

# బసవతారకం హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం నిర్వహించిన మాజీ ఆల్విన్ ఉద్యోగ సంఘం









**నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి జులై 18**

నిజాంపేట సర్కిల్ ప్రగతి నగర్ లీల సుందరయ్య భవన్లో ఆల్విన్ మాజీ ఉద్యోగ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఇనిస్ట్యూట్ , రెనోవ మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, ఈఎస్ఐ హాస్పిటల్ రామచంద్రరావు సహకారంతో ఆధ్వర్యంలో మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. వైద్య శిబిరానికి ముఖ్య అతిథులుగా బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అసోసియేట్ డైరెక్టర్ కల్పనా రఘునాథ్ ఈఎస్ఐ హాస్పిటల్ ఆర్ సి పురం సూపర్డెంట్ ఎం రమేష్ బాబు పాల్గొన్నారు. మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ బసవతారకం హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఇప్పటివరకు ఎన్నో ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించామని శిబిరాలు నిర్వహించడం వలన క్యాన్సర్ పై అవగాహన కల్పిస్తున్నామని క్యాన్సర్ ను మొదటిలోని గుర్తిస్తే దానిని నయం చేయడం పెద్ద పని కాదని క్యాన్సర్ అంటేనే కొంతమంది ఎంతో భయపడి తమ ప్రాణాలు కూడా పోగొట్టుకుంటారని తెలిపారు .బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్లో ఎంతో మందికి క్యాన్సర్ రోగం నుండి ఉపశమనం కలిగిందన్నారు. ఇక్కడ నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో సుమారుగా 15000 నుండి 20వేల వరకు అయ్యే పరీక్షలను ఉచితంగా నిర్వహించి వారి ఆరోగ్యానికి సంబంధించిన సలహాలు సూచనలు తెలియజేసే మని తెలిపారు. మాజీ ఆల్విన్ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు జే మల్లికార్జున మాట్లాడుతూ మేము ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయాలని బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్ అసోసియేట్ డైరెక్టర్ డాక్టర్ కే కల్పన రఘునాథుని కలువంగనే వారు తప్పకుండా ప్రగతి నగర్ లో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పి ఆదివారం నాడు వారి హాస్పిటల్ లో పనిచేసే డాక్టర్ల ద్వారా ఇక్కడ ఉచితంగా పరీక్షలు చేసి వారికి తగు సూచనలు అందించడం ఎంతో సంతోషకరమన్నారు. ఉచిత వైద్య శిబిరంలో సుమారుగా 20000 వరకు ఖర్చు అయ్యే పరీక్షలను పూర్తిగా ఉచితంగా నిర్వహించారు. ఇక్కడ ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరంలో ప్రగతి నగర్ చుట్టుపక్కల ఉన్నటు వంటి ప్రాంతాల ప్రజలు సుమారుగా 300 మంది పైగా వైద్య సేవలను సద్వియోగం చేసుకున్నారు. ఇందుకు సహకరించిన బసవతారకం హాస్పిటల్ వైద్య సిబ్బందికి, రెనోవా హాస్పిటల్ వైద్య సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. అలాగే రెండు రోజుల నుండి కష్టపడి సహాయ సహకారాలు అందించిన ప్రతి ఒక్క మాజీ ఆల్విన్ ఉద్యోగ సభ్యులకు అలాగే మాకు ఉచిత వైద్య శిబిరానికి ఆర్థికంగానూ సహాయ సహకారాలు అందించిన వారికి లీలా సుందరయ్య భవన్ వారికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బసవతారకం ఇండో క్యాన్సర్ హాస్పిటల్ డాక్టర్స్ లెనోవా హాస్పిటల్ డాక్టర్స్,ఈ కార్యక్రమంలో మాజీ ఆల్విన్ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు జే మల్లికార్జునరావు కార్యనిర్వాహక సభ్యులు మహమ్మద్ నవి కృష్ణంరాజు జనరల్ సెక్రటరీ వీ రమేష్ వైస్ ప్రెసిడెంట్, జి సురేష్ ఆర్ సతీష్ బాబు, వి వి రావు ,ఎస్ బలవంత్ రెడ్డి, కే రాములు, ట్రెజరర్ జి రాములు, కార్యనిర్వగా సభ్యులు లక్ష్మణరావు, నారాయణ గౌడ్, బంగారి భాస్కర్, వెంకట్రావు, నాగరాజు, శ్రీనివాసరావు రమేష్ ,తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఆల్విన్ ఉద్యోగుల సంక్షేమ సంఘం అధ్యక్షులు జే మల్లికార్జునరావు కార్యనిర్వాహక సభ్యులు మహమ్మద్ నవి కృష్ణంరాజు జనరల్ సెక్రటరీ వీ రమేష్ వైస్ ప్రెసిడెంట్, జి సురేష్ ఆర్ సతీష్ బాబు, వి వి రావు ,ఎస్ బలవంత్ రెడ్డి, కే రాములు, ట్రెజరర్ జి రాములు, కార్యనిర్వగా సభ్యులు లక్ష్మణరావు, నారాయణ గౌడ్, బంగారి భాస్కర్, వెంకట్రావు, నాగరాజు, శ్రీనివాసరావు రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# అశోక్ నగర్ కామన్ వద్ద ప్రమాదకరంగా మారిన రహదారి..

**మట్టి మోసి గోతులు పూడుస్తున్న ఆటో డ్రైవర్లు.**

**ఇంజినీరింగ్ అధికారుల నిర్లక్ష్యంపై మండిపడుతున్న ప్రజలు**

**అమీన్‌పూర్, జూలై 19: తెలుగు జ్యోతి రిపోర్టర్ మన్నే ప్రసాద్**

అమీన్‌పూర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అశోక్ నగర్ కామన్ సమీప ఆటో స్టాండ్ వద్ద రహదారి పూర్తిగా దెబ్బతిని భారీ గోతులతో ప్రమాదకరంగా మారినా, సంబంధిత ఇంజినీరింగ్ అధికారులు మాత్రం కనీసం పట్టించుకోవడం లేదని స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రతిరోజూ వందలాది వాహనాలు, వేలాది మంది ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తున్నప్పటికీ, రహదారి మరమ్మతులపై అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. వర్షాల కారణంగా గోతులు మరింత లోతుగా మారి వాటిలో నీరు నిల్వ ఉండడంతో ద్విచక్ర వాహనదారులు తరచూ జారిపడుతున్నారు. ఆటోలు, కార్లు గోతుల్లో పడుతూ దెబ్బతింటున్నాయి. ముఖ్యంగా లింగమయ్య కాలనీకి వెళ్లే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోననే భయంతో వాహనదారులు ప్రయాణిస్తున్నారు. ఈ సమస్యపై పలుమార్లు మున్సిపల్ అధికారులకు, ఇంజినీరింగ్ విభాగానికి ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని స్థానికులు చెబుతున్నారు. దీంతో అధికారుల కోసం ఎదురు చూడకుండా లింగమయ్య కాలనీ ఆటో డ్రైవర్లే స్వచ్ఛందంగా ముందుకొచ్చి, తమ సొంత ఖర్చుతో మట్టిని తెప్పించి గోతులను పూడ్చే పనిలో నిమగ్నమయ్యారు. ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన పని అధికారులు చేయాల్సి ఉండగా, పేద ఆటో డ్రైవర్లు చేయాల్సి రావడం దురదృష్టకరమని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా స్థానికులు అధికారుల తీరుపై తీవ్ర విమర్శలు గుప్పించారు. రోడ్డు విస్తరణ పేరుతో చిన్నచిన్న ఆక్రమణలు తొలగించడానికి వెంటనే యంత్రాంగంతో వచ్చేసే అధికారులు... ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారిన ఈ రహదారి గోతులు మాత్రం ఎందుకు కనిపించడం లేదు? ఆక్రమణలు కనిపిస్తున్నాయి... ప్రమాదకరమైన గోతులు కనిపించడం లేదా? ఇంజినీరింగ్ విభాగం కళ్లు మూసుకుపోయాయా?అంటూ ప్రశ్నిస్తున్నారు. వర్షాకాలం ప్రారంభమైన నేపథ్యంలో పరిస్థితి రోజురోజుకూ మరింత ప్రమాదకరంగా మారుతోందని, పెద్ద ప్రమాదం జరిగి అమాయకుల ప్రాణాలు పోయిన తర్వాత స్పందించడం కంటే ఇప్పుడే శాశ్వత మరమ్మతులు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ప్రజల పన్నుల డబ్బుతో జీతాలు తీసుకుంటున్న అధికారులు కార్యాలయాలకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో పర్యటించి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు. ఆక్రమణలు



తొలగించడంలో చూపుతున్న చురుకుదనం... ప్రజల ప్రాణాలు కాపాడే రహదారుల మరమ్మతుల్లో ఎందుకు కనిపించడం లేదు?" అంటూ అమీన్‌పూర్ ఇంజినీరింగ్ అధికారుల నిర్లక్ష్యంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# 275 ,276 డివిజన్లో సర్-2026 మెగా హెల్ప్ డెస్క్ క్యాంపును ప్రారంభించినకాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి

**నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి జులై 18**





నిజాంపేట సర్కిల్ ప్రగతి నగర్ 276వ డివిజన్ అధ్యక్షులు బొమ్ము వెంకటేశ్వర రెడ్డి (తాతి రెడ్డి), బండారి లేఔట్ 275వ డివిజన్ అధ్యక్షుడు వరగాని వాసు అధ్యక్షతన వాసవి లేఔట్ జిల్లా పరిషత్ హై స్కూల్‌లో, బండారి లేఔట్ రాజీవ్ గృహకల్ప లో ఏర్పాటు చేసిన సర్-2026 మెగా హెల్ప్ డెస్క్ క్యాంపును కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సర్-2026 ప్రక్రియపై ఓటర్లకు పూర్తి అవగాహన కల్పించడం, అవసరమైన సమాచారం అందించడం, నమోదు ప్రక్రియలో ఎదురయ్యే సమస్యలకు సహాయం చేయడం కోసం ఈ మెగా హెల్ప్ డెస్క్ క్యాంపును ఏర్పాటు చేసినట్లు తెలిపారు. హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ, సర్-2026 కార్యక్రమం విజయవంతం కావాలంటే బిఎల్ఓ లతోపాటు ప్రతి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్త క్షేత్రస్థాయిలో ప్రజలకు అందుబాటులో ఉండి ప్రతి అర్హులైన ఓటరికి సహాయం చేయాలని పిలుపునిచ్చారు. ప్రతి ఓటరు వివరాలు సక్రమంగా నమోదు అయ్యేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కాంగ్రెస్ పార్టీ తరఫున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా ఉండేందుకే హెల్ప్ డిస్కను ఏర్పాటు చేశామని తెలిపారు ప్రతి ఒక్క ఓటర్ తమ బాధ్యతగా ఎస్ఐఆర్ లో తమ ఓటును నమోదు చేసుకోవాలని సూచించారు. ఎవరికైనా ఏదైనా సమస్య ఉంటే మీ కాలనీలలో ఏర్పాటుచేసిన హెల్ప్ డెస్క్ దగ్గరికి వెళ్లి మీ సమస్యలు తెలుసుకోవచ్చని తెలిపారు.

ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన శేరిలింగంపల్లి : జర్నలిస్టులు



**సామాజిక సేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షిస్తూ ఘనంగా జన్మదిన వేడుకలు**

**తెలుగుజ్యోతి, శేరిలింగంపల్లి జులై 19:**

చందానగర్ కు చెందిన ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు, బిల్టరు వెస్ట్ జోన్ బిల్డర్స్ అసోసియేషన్ చైర్మన్ మిరియాల రాఘవరావు కుమారుడైన కాంగ్రెస్ యువ నాయకుడు మిరియాల ప్రీతమ్ జన్మదిన వేడుకలు ఆదివారం శేరిలింగంపల్లిలోని చందానగర్ లోని ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శేరిలింగంపల్లి ప్రాంతానికి చెందిన పలువురు జర్నలిస్టులు ప్రీతమ్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు సీనియర్ బి.కృష్ణ, అశోక్, రామకృష్ణ గౌడ్, రవీందర్ రెడ్డి, కర్ర బాబు, శ్రీకాంత్, ఉప్పరి రమేష్, విజయ్, పాల్గొని, మిరియాల ప్రీతమ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రజలకు మరింత చేరువై సేవా కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తూ యువతకు ఆదర్శంగా నిలవాలని వారు అభిలషించారు. మిరియాల ప్రీతమ్ యువత సమస్యల పరిష్కారంతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలలో ఎల్లప్పుడూ ముందుండి ప్రజల మన్ననలు పొందుతున్నారని వారు పేర్కొన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తూ ప్రజలకు అండగా నిలవాలని ఆకాంక్షించారు. జన్మదిన వేడుకలలో కేక్ కట్ చేసి పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్నేహితులు పెద్ద ఎత్తున హాజరై మిరియాల ప్రీతమ్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## జగన్నాథ సుభద్ర బలరామ రథయాత్రలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాసరెడ్డి





**నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి జులై 18**

నిజాంపేట సర్కిల్ నిజాంపేట్ గ్రామ పురాతన శ్రీశ్రీశ్రీసీతారామచంద్రస్వామి దేవస్థానంలో ఆదివారం పూరి జగన్నాథ రథయాత్ర ఘనంగా నిర్వహించారు . దేవస్థానము నుంచి జయదీపిక ఎస్టేట్స్ వరకు సాగిన ఈ రథయాత్రను దేవస్థాన ధర్మకర్త కొలను శ్రీనివాసరెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన భక్తులతో కలిసి రథయాత్రలో పాల్గొని రతాన్ని ముందుకు లాగారు. ఈ సందర్భంగా వందలాది మంది భక్తులు భక్తిశ్రద్ధలతో రథయాత్రలో పాల్గొని జగన్నాథ స్వామికి జయజయధ్వానాలు చేశారు. రథయాత్ర పూర్తి అయిన తర్వాత స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థాన భక్తబృందం, ఆలయ ప్రధాన అర్చకులు బదరినారాయణ చార్యులు, వెంకటరమణ చార్యులు, వాసు వరగాని, ఏలూరి సత్య(నాని), రామచంద్రనాయక్, లక్మణ్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అమరవీరుల స్ఫూర్తికి ఘన నివాళి.. ఎమ్మెల్సీ కోదండరామ్‌కు ఘన స్వాగతం పలికిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**తెలుగు జ్యోతి న్యూస్ షాద్‌నగర్ ప్రతినిధి జులై 19**



షాద్‌నగర్ నియోజకవర్గంలో నిర్వహించిన తెలంగాణ అమరవీరుల స్తూపం ప్రారంభోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్సీ, ప్రొఫెసర్ కోదండరామ్‌కు ఘన స్వాగతం లభించింది. కార్యక్రమానికి వచ్చిన ఆయనను షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఉమ్మడి మండలాల మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ కలిసి పుష్పగుచ్ఛం అందించి ఆత్మీయంగా ఆహ్వానించారు.తెలంగాణ ఉద్యమ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ నిర్వహించిన ఈ కార్యక్రమం భావోద్వేగ వాతావరణంలో జరిగింది. అమరవీరుల స్ఫూర్తిని భావితరాలకు చాటిచెప్పేలా స్తూపం నిర్మాణం జరగడం అభినందనీయమని పలువురు నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనలో అమరవీరులు చేసిన త్యాగాలు చిరస్మరణీయమని, వారి ఆశయాల సాధనకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మాజీ ఎంపీపీ శివశంకర్ గౌడ్ మాట్లాడుతూ అమరవీరుల స్ఫూర్తితో ప్రజాసేవను మరింత ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, అధికారులు, ఉద్యమకారులు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమరవీరులకు నివాళులర్పించారు.

# షాద్‌నగర్ మండల పరిషత్ కార్యాలయం ఎదుట మహనీయుల విగ్రహాల ఆవిష్కరణ ఘనంగా

**మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్సీ కోదండరాం చేతుల మీదుగా ఆవిష్కరణ**

తెలుగు జ్యోతి న్యూస్

షాద్‌నగర్ ప్రతినిధి, జూలై 19:






"వీరులారా.. వందనం.. మహనీయులారా.. వందనం" అనే నినాదాలతో షాద్‌నగర్ పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణం ఆదివారం దేశభక్తి, తెలంగాణ ఆత్మగౌరవ భావాలతో మార్మోగింది. దేశ స్వాతంత్ర్య సమరయోధులు, తెలంగాణ ఉద్యమ స్ఫూర్తిదాతలు, ప్రజాసేవలో చిరస్థాయిగా నిలిచిన మహనీయుల సేవలను భావితరాలకు చాటిచెప్పేలా మండల పరిషత్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన విగ్రహాలను ఘనంగా ఆవిష్కరించారు.ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో పాత జాతీయ రహదారి పక్కన ఏర్పాటు చేసిన మహాత్మా గాంధీ, గద్దర్, బూర్గుల రామకృష్ణారావు, అబ్దుల్ కలాం, రాజా వెంకటరెడ్డి విగ్రహాలను రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్సీ కోదండరాం, ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సంయుక్తంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వేలాది మంది ప్రజలు, నాయకులు, కార్యకర్తలు, వివిధ కుల సంఘాల ప్రతినిధులు హాజరై మహనీయులకు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా మాట్లాడిన నాయకులు, దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగాలు చేసిన వీరులను, తెలంగాణ ఉద్యమానికి ప్రాణం పోసిన గద్దర్ వంటి మహనీయులను, ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి పనిచేసిన బూర్గుల రామకృష్ణారావును, శాస్త్రవేత్తగా దేశాన్ని ప్రపంచస్థాయిలో నిలబెట్టిన మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాంను, స్వాతంత్ర్య పోరాట యోధుడు రాజా వెంకటరెడ్డిని భావితరాలకు ఆదర్శంగా నిలిపే ఉద్దేశంతో ఈ విగ్రహాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహనీయుల జీవితాలు యువతకు స్ఫూర్తినిచ్చే మార్గదర్శకాలుగా నిలుస్తాయని, వారి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. విగ్రహాల ఏర్పాటు ద్వారా షాద్‌నగర్ చరిత్రలో మరో చిరస్మరణీయ ఘట్టం నమోదైందని పలువురు అభిప్రాయపడ్డారు.

విగ్రహాల ఆవిష్కరణ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం పరిసరాలు పండుగ వాతావరణాన్ని తలపించాయి. వివిధ కుల సంఘాల నాయకులు, మహనీయుల అభిమానులు పూలమాలలు వేసి నివాళు లర్పించగా, ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాపరెడ్డి, మున్సిపాలిటీ చైర్మన్ అగునూరు బస్వం, వైస్ చైర్మన్ అందె మోహన్, కొత్తూరు ఉమ్మడి మండలం మాజీ ఎంపీపీ యం శివశంకర్ గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మొహమ్మద్ అలీ ఖాన్ బాబర్, మాజీ మున్సిపల్ చైర్మన్ అగునూరు విశ్వం, గిరిజన ఆదివాసీ కోఆర్డినేటర్ పి. రఘు, చెంది తిరుపతి రెడ్డి, కృష్ణారెడ్డి, సజీవన్, ముబారక్ అలీ ఖాన్, ఐకాసా, కొత్తూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎల్లారం శేఖర్ రెడ్డి, కొత్తూరు మున్సిపాలిటీ అధ్యక్షులు జె సుదర్శన్ గౌడ్, నందిగామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దేపల్లె కుమారస్వామి గౌడ్, రంగారెడ్డి సర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షులు కొమ్ము కృష్ణ, కొత్తూరు మండల్ సర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్, సర్పంచులు మంకాల శ్రీశైలం, గొల్లపల్లి అశోక్, బుగ్గ సాలయ్య, మల్లేష్, బాసు నాయక్, గోవింద నాయక్, వెంకమ్మగూడ మాజీ సర్పంచ్ బయ్యని రజినిత వీరేందర్ గౌడ్, నర్సప్ప గూడ మాజీ సర్పంచ్ కావలి కృష్ణ, మాజీ ఉపసర్పంచ్ సీతారాములు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మాణిక్యం, నందిగామ మండల ఉపసర్పంచ్ల సంఘం మండల అధ్యక్షుడు ఆవుల మంద శివ శంకర్, మాజీ వార్డు సభ్యులు పబ్బే శ్రీశైలం, చేగూర్ ఉమ్మడి కాంగ్రెస్ పార్టీ పసుల బుచ్చయ్య, గుండాల సాములయ్య, చేగుర్ రేషన్ డీలర్ యం శ్రీనివాస్ గౌడ్, అన్నారం నరసింహ గౌడ్, చేగుర్ ఉమ్మడి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు పబ్బే సుధాకర్, వడ్డే శ్రీనివాస్, గుల్ల రామచంద్రి, బక్కోళ్ల యాదయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అమీన్‌పూర్‌కు రూ.49.15 కోట్ల విద్యా వరం

**ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒకే విద్యా ప్రాంగణం..**
**ఆధునిక సౌకర్యాలతో ప్రభుత్వ విద్యకు కొత్త దిశ..**

అమీన్‌పూర్, జూలై 19:

సమీకృత ప్రభుత్వ పాఠశాల సముదాయానికి ప్రభుత్వం ఆమోదం విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది.. అమీన్‌పూర్ ప్రజల్లో హర్షం.వేగంగా అభివృద్ధి చెందుతున్న అమీన్‌పూర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధికి తెలంగాణ ప్రభుత్వం విద్యా రంగంలో భారీ వరాన్ని ప్రకటించింది. కోర్ అర్బన్ ఏరియా (క్యూర్) పథకం. కింద అమీన్‌పూర్‌లో.రూ.49.15 కోట్ల వ్యయంతో సమీకృత ప్రభుత్వ పాఠశాల సముదాయం.ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం.జీవో ఆర్.టి. నెం.57, తేదీ 20-03-2026. ద్వారా పరిపాలనా అనుమతులు మంజూరు చేసింది. ఈ మేరకు పాఠశాల విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి.డాక్టర్ యోగిత రాణా.ఉత్తర్వులు జారీ చేశారు.ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టు పూర్తయితే అమీన్‌పూర్ ప్రాంతంలో ప్రభుత్వ విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు చోటుచేసుకోనున్నాయి. ప్రస్తుతం ప్రైవేటు పాఠశాలలకు వెళ్తున్న అనేక మంది విద్యార్థులు కూడా ప్రభుత్వ పాఠశాలల వైపు మొగ్గు చూపే అవకాశం ఉందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.

**అమీన్‌పూర్‌లోనే ఆధునిక విద్యా సముదాయం.**

ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం అమీన్‌పూర్ పరిధిలోని.సర్వే నెంబర్లు 1, 2, 8/ఏ.లో సుమారు.రెండు ఎకరాల విస్తీర్ణంలో. ఈ సమీకృత ప్రభుత్వ పాఠశాల సముదాయం నిర్మించనున్నారు. ఇందులో.ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు. విద్యార్థులు ఒకే ప్రాంగణంలో విద్యాభ్యాసం చేసే అవకాశం కల్పించనున్నారు. చిన్నారులు మొదటి అడుగు నుంచి ఉన్నత పాఠశాల విద్య పూర్తయ్యే వరకు ఒకే విద్యా వాతావరణంలో చదివే విధంగా ప్రణాళిక రూపొందించారు.

**అత్యాధునిక సౌకర్యాలతో ప్రభుత్వ పాఠశాల.**

రూ.49.15 కోట్లతో నిర్మించనున్న ఈ సముదాయంలో విద్యార్థులకు అవసరమైన అన్ని ఆధునిక వసతులు కల్పించనున్నారు.

**వాటిలో...**

విశాలమైన, గాలి వెలుతురు సమృద్ధిగా ఉండే తరగతి గదులు
డిజిటల్ బోధనకు అనువైన స్మార్ట్ తరగతి గదులు
విజ్ఞానశాస్త్ర ప్రయోగశాలలు
కంప్యూటర్ ప్రయోగశాలలు
ఆధునిక గ్రంథాలయం
విశాలమైన క్రీడా మైదానం
స్వచ్ఛమైన తాగునీటి సౌకర్యం
బాలురు, బాలికలకు ప్రత్యేక మరుగుదొడ్లు

పచ్చదనంతో కూడిన పాఠశాల ఆవరణ భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా అన్ని మౌలిక వసతులుఏర్పాటు చేయనున్నారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ విద్యాసంస్థలకు ఏమాత్రం తీసిపోకుండా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యంగా తెలుస్తోంది.






గత పదేళ్లలో అమీన్‌పూర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి అత్యంత వేగంగా అభివృద్ధి చెందింది. కొత్త కాలనీలు, అపార్ట్‌మెంట్లు, విల్లాలు, గేటెడ్ కమ్యూనిటీలు పెద్దఎత్తున ఏర్పడ్డాయి. వేలాది కుటుంబాలు ఇక్కడ స్థిర నివాసం ఏర్పరుచుకున్నాయి.దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో చేరే విద్యార్థుల సంఖ్య కూడా గణనీయంగా పెరిగింది. అయితే విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు, మౌలిక వసతులు పెరగలేదు. కొన్ని పాఠశాలల్లో ఒకే గదిలో అధిక సంఖ్యలో విద్యార్థులు చదువుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రయోగశాలలు, గ్రంథాలయాలు, క్రీడా మైదానాల కొరత కూడా చాలా కాలంగా ఉంది.ఈ సమస్యలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం అమీన్‌పూర్‌ను సమీకృత ప్రభుత్వ పాఠశాల సముదాయానికి ఎంపిక చేయడం స్థానికంగా హర్షం వ్యక్తమవుతోంది.

**రాష్ట్రవ్యాప్తంగా భారీ విద్యా ప్రణాళిక**

తెలంగాణ ప్రభుత్వం ఈ జీవో ద్వారా రాష్ట్రవ్యాప్తంగా మొత్తం. రూ.1011.65 కోట్ల. వ్యయంతో విద్యా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ఆమోదం తెలిపింది.

**అందులో...**

11 సమీకృత ప్రభుత్వ పాఠశాల సముదాయాల నిర్మాణానికి రూ.496.75 కోట్లు. 17 ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి రూ.364.60 కోట్లు. 164 ప్రభుత్వ పాఠశాలల్లో 501 అదనపు తరగతి గదుల నిర్మాణానికి రూ.150.30 కోట్లుమంజూరు చేసింది.సంగారెడ్డి జిల్లాలో.అమీన్‌పూర్, సుల్తాన్‌పూర్, తెక్కలపల్లి, చందానగర్. ప్రాంతాలు ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్టుకు ఎంపిక కావడం విశేషంగా చెప్పుకోవచ్చు.

పనులు ఎలా జరుగుతాయి?ఈ నిర్మాణ పనులన్నింటినీ.తెలంగాణ రాష్ట్ర విద్యా మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ. టెండర్ విధానంలో చేపట్టనుంది. పాఠశాల విద్యాశాఖ సంచాలకులు, సమగ్ర శిక్ష రాష్ట్ర ప్రాజెక్టు సంచాలకులు పనులను పర్యవేక్షించనున్నారు. నాణ్యతలో ఎలాంటి రాజీ లేకుండా నిర్మాణ పనులు చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించింది.

**అమీన్‌పూర్ విద్యార్థులకు గొప్ప అవకాశం**

ఈ సమీకృత పాఠశాల సముదాయం అందుబాటులోకి వస్తే అమీన్‌పూర్‌తో పాటు బీరంగూడ, లింగమయ్య కాలనీ, భారత్‌నగర్, పటేల్‌గూడ, మల్లికార్జున హిల్స్, పరిసర ప్రాంతాల విద్యార్థులు కూడా ప్రయోజనం పొందనున్నారు. ప్రస్తుతం ప్రైవేటు పాఠశాలల్లో అధిక ఫీజులు చెల్లించలేని పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఇది గొప్ప అవకాశంగా మారనుంది.

ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య, ఆధునిక సౌకర్యాలు, సాంకేతిక బోధన అందుబాటులోకి రావడంతో వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తు మరింత మెరుగుపడుతుందని విద్యావేత్తలు అభిప్రాయపడుతున్నారు.ప్రభుత్వం నిధులు మంజూరు చేయడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నప్పటికీ, పరిపాలనా అనుమతులతోనే పరిమితం కాకుండా వెంటనే నిర్మాణ పనులు ప్రారంభించాలని కోరుతున్నారు. ఆలస్యం చేయకుండా నిర్ణీత గడువులో పనులు పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని విజ్ఞప్తి చేస్తున్నారు. నాణ్యతతో కూడిన సమీకృత ప్రభుత్వ పాఠశాల సముదాయం నిర్మితమైతే అమీన్‌పూర్ ప్రభుత్వ విద్యలో రాష్ట్రానికే ఆదర్శంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

రూ.49.15 కోట్లతో అమీన్‌పూర్‌లో నిర్మించనున్న సమీకృత ప్రభుత్వ పాఠశాల సముదాయం ఈ ప్రాంత విద్యార్థుల భవిష్యత్తును మార్చే ప్రాజెక్టుగా మారనుంది. ప్రీ-ప్రైమరీ నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒకే ప్రాంగణంలో ఆధునిక సౌకర్యాలతో విద్య అందుబాటులోకి రానుండటంతో ప్రభుత్వ విద్యకు కొత్త వెలుగు రానుందని విద్యార్థులు, తల్లిదండ్రులు, స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

## నూతన సీఐ పి దాలి నాయుడు ను కలిసిన ఎన్ఎంసి బిఆర్ఎస్ అధ్యక్షుడు రంగనాయప్రసాద్

నిజాంపేట్ తెలుగు జ్యోతి ప్రతినిధి జులై 18



నిజాంపేట్ సర్కిల్ బాచుపల్లి పోలీస్ స్టేషన్ నూతన సీఐ గా బాధ్యతలు స్వీకరించిన పి డాలి నాయుడు ని వారి కార్యాలయంలో కలసి శుభాకాంక్షలు తెలిపిన నిజాంపేట సర్కిల్ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ మాజీ కార్పొరేటర్ రవి కిరణ్. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు బొబ్బ శ్రీనివాస్, ప్రదీప్ , సలీం తదితర కార్యకర్తలు పాల్గొన్నారు

## నవరత్నం నృత్య రూపకం రవీంద్రభారతిలో

తెలుగు జ్యోతి జూలై 19 రవింద్ర భారతి :




భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మికత, నవరత్నాల విశిష్టతను భ వఞరతనాట్య రూపంలో ఆవిష్కరించే "నవరత్నం -- తొమ్మిది రత్నాల కథ" అనే ప్రత్యేక నృత్య రూపకం నేడు సాయంత్రం 6 గంటల నుంచి హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో వైభవంగా నిర్వహించారుఈ కార్యక్రమంలో ప్రముఖ భరతనాట్య గురువు వీణాశ్రీ విజయ్‌కుమార్ అలంగే శిష్యురాలు అనన్య ఎస్‌పి ప్రధాన ఆకర్షణగా నృత్య ప్రదర్శన ఇవ్వనున్నారు. విశ్వ సృష్టి, భారతీయ సంప్రదాయాలు, తొమ్మిది పవిత్ర రత్నాల ప్రాముఖ్యతను సంగీతం, నృత్యం, భావ వ్యక్తీకరణల ద్వారా ప్రేక్షకులకు అద్భుత ప్రదర్శన ఇచ్చారుసాయంత్రం 6 గంటలకు అతిథుల రాకతో కార్యక్రమం ప్రారంభమై, దీపప్రజ్వలన, ప్రముఖ వయోలిన్ విద్వాంసుడు ఎస్.పీ. సుబ్రహ్మణ్యం వయోలిన్ సంగీత విభావరి, అతిథుల సత్కారం అనంతరం సాయంత్రం 7 గంటలకు ప్రధాన నృత్య రూపకం ప్రదర్శించారు. అనంతరం ముఖ్య అతిథుల ఆశీర్వచనాలు, కృతజ్ఞతలు, జ్ఞాపికల ప్రదానం, సమూహ ఛాయాచిత్రాలతో కార్యక్రమం విజయవంతంగా ముగిసిందిభరతనాట్య కళాభిమానులు, సాంస్కృతిక ప్రియులు ఈ విశిష్ట కార్యక్రమానికి హాజరై కళాకారులను ప్రోత్సహించారు

## తెలంగాణ రక్షణ సేన జెండా పండుగ

శేరిలింగపల్లి లో తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవిత గారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా తలపెట్టిన తెలంగాణ రక్షణ సేన జెండా పండుగ లో భాగంగా తెలంగాణ రక్షణ సేన జెండా శేరిలింగంపల్లి లో ాజీ= స్టేడియం దగ్గర చందానగర్ డివిజన్ లో వాసిలి చంద్ర శేఖర్ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్మించడం జరిగింది. ఈ రోజు తెలంగాణ రక్షణ సేన శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇన్ ఛార్జ్ వాసిలి చంద్ర శేఖర్ ప్రసాద్ ముఖ్య అతిథి గా పాల్గొని తెలంగాణ రక్షణ సేన జెండా ని ఆవిష్కరించడం జరిగింది. ఈ ఆవిష్కరణ కార్యక్రమం లో ు=ా సీనియర్ నాయకులు షేక్ అస్లాం, విష్ణు చారీ , మురుగేసాన్, దయానంద్, లక్ష్మి, మాదవి,సందీప్, ప్రవీణ్, శ్రీనివాస్ మరియు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ జెండా కార్యక్రమం విజయవంతం చేసినందుకు వాసిలి చంద్ర శేఖర్ ప్రసాద్ అందరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలియచేసారు.

## ప్రత్యేక ఓటరు సవరణ సహాయక కేంద్రాన్ని పరిశీలించిన అభయ్ పాటిల్.

**కొంపల్లిలో ఆరు ప్రాంతాల్లో సహాయక కేంద్రాలు ఏర్పాటుచేయడం అభినందనీయం.**

**-మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి.**

జాతీయ ఎన్నికల కమిషన్ నిర్వహిస్తున్న ప్రత్యేక ఓటరు సవరణ కార్యక్రమంలో కొంపల్లి ఓటర్లు అందరూ భాగస్వామ్యం అయ్యేవిధంగా భారతీయ జనత పార్టీ కొంపల్లి శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సహాయక కేంద్రాన్ని తెలంగాణ బీజేపీ ఇంచార్జ్ అభయ్ పాటిల్ మరియు మాజీ మంత్రివర్యులు మర్రి శశిధర్ రెడ్డి పరిశీలించారు. బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సహాయక కేంద్రాల ఏర్పాటుద్వార ప్రజలకు కల్పిస్తున్న అవగాహన మరియు సహాయక కార్యక్రమాల గురించి ఆర తీసిన పాటిల్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో తెలంగాణ రాజకీయాల్లో కీలక మార్పులు జరిగే అవకాశం ఉన్నది. రాబోయే బల్దియా ఎన్నికలు దృష్టిల్ పెట్టుకుని ఈ సర్ కార్యక్రమాన్ని మరింత వృద్ధితంగా ప్రజల్లోకి తీసుకెళ్లి గడువు పూర్తయ్యేలోగా 100 శాతం ఈ ప్రక్రియను పూర్తిచేయాలని సూచించారు. ఈ సందర్భంగా మర్రి శశిధర్ రెడ్డి మాట్లాడుతూ కొంపల్లి డివిజన్ పరిధిలో ప్రతి రోజు ఆరు చోట్ల సహాయక కేంద్రాలు నిర్వహిస్తూ ప్రజలకు అవగాహన కల్పిస్తున్న స్థానిక డివిజన్ అధ్యక్షులు పెద్దబుద్దుల సతీష్ సాగర్ మరియు కొంపల్లి బీజేపీ నాయకులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లారెడ్డి, సర్ కన్వీనర్ నందనం దివాకర్, ఉపాధ్యక్షులు రాజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి గిరివర్ధన్ రెడ్డి, కౌన్సిల్ సభ్యులు జనార్ధన్ రెడ్డి, అసెంబ్లీ సర్ కన్వీనర్ శివాజీ రాజు, రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు సరిత రావు, స్థానిక నాయకులు నర్సింహా, అశోక్, దుర్గా, ప్రకాష్ రావు, మాధురి, మహేందర్ సాగర్, అశ్విన్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాన్స్ పేరుతో హీరోల ఇమేజ్‌తో ఆట

**హైదరాబాద్ :** తెలుగు రాష్ట్రాల్లో సినిమా, రాజకీయాల మధ్య బంధం ఇప్పటిది కాదు. కానీ ఇటీవల కాలంలో ఈ బంధం సరికొత్తగా, అత్యంత ప్రమాదకరమైన మలుపు తిరిగింది. జూనియర్ ఎన్టీఆర్, అల్లు అర్జున్ వంటి నటులు తమ అసాధారణ ప్రతిభతో పాన్ ఇండియా స్టార్లుగా ఎదిగి, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకునేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారు. సినీ కెరీర్ పరంగా క్షణం తీరిక లేకుండా వారు తమ మార్కెట్‌ను విస్తరిస్తుంటే.. కొందరు మాత్రం వారిని ప్రాంతీయ రాజకీయ చట్రంలో ఇరికించేందుకు విశ్వప్రయత్నాలు చేస్తున్నారు. వారిని పూర్తిగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాజకీయాలకే పరిమితం చేయాలనే ఒక నిగూఢ రాజకీయ కుట్ర క్షేత్రస్థాయిలో జోరుగా సాగుతోందని ఇటీవల పరిణామాలు నిరూపిస్తున్నాయి. ఈ కుట్రలో అత్యంత విస్మయపరిచే అంశం ఏమిటంటే.. సమాజంలో కొందరు వ్యక్తులు తమను తాము సదరు హీరోలకు వీరాభిమానులు గా ప్రొజెక్ట్ చేసుకుంటున్నారు. ఈ నిష్కల్మషమైన అభిమానం ముసుగులో వారు తమ సొంత రాజకీయ ఎజెండాలను అత్యంత చాకచక్యంగా అమలు చేస్తున్నారు. సోషల్ మీడియా వేదికగా హీరోల పేర్లతో అనధికారిక అసోసియేషన్లు, డిజిటల్ గ్రూపులు సృష్టించి.. తామే ఆ హీరోల తాలూకు ఏకైక , అధికారిక ప్రతినిధులమనే ఒక కృత్రిమ భ్రమను సామాన్య ఫ్యాన్స్‌లో కల్పిస్తున్నారు.పైకి చూసేందుకు ఈ గ్రూపులు సామాజిక సేవా కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు నిర్వహిస్తున్నట్లు రంగులు అద్దుతాయి. కానీ తెరవెనుక అసలు కథ వేరే ఉంటుంది. సదరు హీరోకి ప్రత్యర్థులుగా భావించే రాజకీయ నేతలపై బురదజల్లడం, ఒక రాజకీయ పార్టీకి అనుకూలంగానూ, మరో పార్టీకి వ్యతిరేకంగానూ నర్మగర్భంగా పోస్టులు పెట్టడం వీరి అసలు వ్యాపకం. చివరికి ఈ అనధికార గ్రూపులే మీడియాలోనూ, సోషల్ మీడియాలోనూ సదరు హీరోల పొలిటికల్ ఎంట్రీపై తప్పుడు వార్తలను , పుకార్లను లేవనెత్తుతూ ప్రజల్లో గందరగోళాన్ని సృష్టిస్తున్నాయి.

